

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 102 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 18 ఆగస్టు 2025 | వెల : 4/-

# చారిత్రక భవనానికి రాజసం ఉట్టిపడేలా..

## పార్లమెంటు తరహాలో అసెంబ్లీ ప్రాంగణం



- ప్రధాన భవనం చుట్టూ ఉన్న ఇతర నిర్మాణాల తొలగింపు
- ఉద్యానవన విభాగ స్థలాలు సేకరించి వాటిలో నిర్మాణాలు
- జూబ్లీహాలు, ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం, బాలభవన్‌ల రీమోడలింగ్... 3 రకాల ప్రణాళికలకు రూపు..
- సీఎం ఆమోదించే తుది ప్రణాళిక ప్రకారం పనులు

హైదరాబాద్

ఢిల్లీలో పార్లమెంటు భవనం పరిసరాలు ప్రత్యేకంగా ఉన్న తరహాలోనే తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని కూడా రాజసం ఉట్టిపడేలా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఉభయసభలున్న ప్రాంగణం యావత్తు కొంత గందరగోళంగా ఉంది. వారసత్వ భవనం అయినప్పటికీ, ప్రధాన భవనానికి చేరువలో ఇతర భవనాలుండటంతో ఆ భవన ప్రత్యేకతకు కొంత భంగంవాటిల్లుతోందని ప్రభుత్వం భావిస్తోంది. సభ జరిగే సమయంలో వాహనాలకు సరైన పార్కింగ్ వసతి లేకపోవటంతో ప్రధాన భవనం చుట్టూరా నిలుపుతున్నారు. చారిత్రక ప్రాధాన్యం ఉన్న భవనం అయినప్పటికీ, దాని ప్రత్యేకతను - మిగతా3లో

## మోదీ చాలా ప్రమాదకారి.. గద్దె దింపాలి



- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే
- బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదు
- దేశ స్వాతంత్ర్యానికి ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకం
- అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొడగటం ఏమిటి

## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి

- ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పుల దృష్ట్యా బిల్డర్స్ స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలి
- నిర్మాణ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుంది
- నిర్మాణ రంగ వ్యాపారులు ఇళ్ల నిర్మాణం నాణ్యతలో రాజీ పడొద్దు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్

నగరంలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాల మేరకు నిర్మాణరంగ సంస్థలు పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైటెక్స్‌లో నిర్వహించిన క్రెడాయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పుల దృష్ట్యా బిల్డర్స్ స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని సూచించారు. నిర్మాణ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. నిర్మాణ రంగ వ్యాపారులు - మిగతా3లో

## మరో 15 రోజులే ఉన్నాయి..

## మా తలుపులు తెరిచే ఉంటాయి

- బీహార్ ఎస్‌ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానులు ఉన్నా తమను సంప్రదించవచ్చు
- ఎన్నికల్లో సిసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రైవేసీని కాపాడాలన్నదే కారణం
- ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఎన్నికల కమిషన్ పని






### ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు..

## రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష

- తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం
- ఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడు
- ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజాధనం వృథా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదే పదే చెబుతున్న ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని, తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఫార్మా - మిగతా3లో

# ఎత్తిపోతలు ఎప్పుడు?




- గోదావరి జలాశయాలు నిండేదెప్పుడు?
- ఎగువ నదిలో ఎట్టకేలకు వరద ఉధృతి..
- ఒడిసి పట్టుకోవడంలో మీనమేషాలు!
- వృథాగా సముద్రంలో కలిసిపోతున్న జలాలు
- ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరు వరకే నీటి పంపింగ్
- అక్కడి నుంచి రంగనాయక, మల్లన్న, కొండపోచమ్మలకు ప్రారంభం కాని ఎత్తిపోతలు
- మలకపేట, అప్పర్ మానేరుకూ మొదలవ్వని పంపింగ్ ప్రక్రియ
- గోదావరి పరీవాహకంలో మొత్తం 57 జలాశయాలు
- మొత్తం 419.81 టీఎంసీల సామర్థ్యానికి గాను కేవలం 191.69 టీఎంసీలే నిల్వ

హైదరాబాద్

వర్షాకాలం ప్రారంభమై రెండున్నర నెలల తర్వాత ఎట్టకేలకు ఎగువ గోదావరి వరదెత్తింది. నదీ పరీవాహకంలో కురుస్తున్న భారీ వర్షాలతో సింగూరు ప్రాజెక్టు నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. పరీవాహకంలోని జలాశయాలన్నీ అడుగంటిపోయి ఉండగా, ఎప్పటికప్పుడు పంపుల ద్వారా ఎత్తిపోసి నిల్వ చేసుకోకపోవడంతో వరద జలాలన్నీ వృథాగా సముద్రంలో కలిసిపోతున్నాయి. జలాల ఎత్తిపోతలో మీనమేషాలు లెక్కిస్తున్న అధికార యంత్రాంగం.. ఎల్లంపల్లి జలాశయం నుంచి మేడారం, అక్కడి నుంచి మిడ్‌మానేరు జలాశయానికి - మిగతా3లో

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్..



- ఎన్డీయే తరపున బరిలోకి
- తమిళనాడు ఓబీసీ నేతను ఎంపిక చేసిన బీజేపీ
- ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం.. గవర్నర్‌గా విశేష అనుభవం
- ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సీపీ బాధ్యతలు



## ఎస్‌ఐఆర్ అసలు రంగును బయటపెడతాం

- దేశం ఎక్కడ ఓట్ల చోరీ జరిగినా అడ్డుకుంటాం
- అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగింది
- ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదు
- బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదు
- ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## కశ్మీరులో మరో మేఘ విస్ఫోటం..



- విరిగిపడిన కొండచరియలు
- కథువాలో ఆకస్మిక వరదలు
- ఏడుగురి మృతి, ఐదుగురికి గాయాలు
- జోధ్ ఘాటీ గ్రామానికి ఇతర ప్రాంతాలతో రాకపోకలకు అంతరాయం


# శిశువులకు జన్మనిచ్చే రోబో

# చైనాలో పరిశోధకుల అద్భుత సృష్టి

**ప్రపంచంలో తొలి ప్రెగ్నెన్సీ రోబో ఇదే**

**వచ్చే ఏడాది చివరిలోగా ప్రొటోటైప్ రెడీ**

**న్యూఢిల్లీ :** చైనాలో పరిశోధకులు ప్రెగ్నెన్సీ హ్యూమనాయిడ్ రోబోను అభివృద్ధి చేస్తున్నారు. గర్భాన్ని ధరించడంతోపాటు కృత్రిమ గర్భంలో నవమాసాలు శిశువును మోసి, సురక్షితంగా ప్రసవించడం ఈ రోబో ప్రత్యేకత. ప్రపంచంలో తొలి 'ప్రెగ్నెన్సీ రోబో' ఇదే. సింగపూర్‌లోని నన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ జాంగ్ కిఫెంగ్ నేతృత్వంలో ఈ రోబోను అభివృద్ధి చేస్తున్నట్టు చైనా మీడియా వెల్లడించింది. నెలలు నిండకుండా జన్మించే శిశువుల సంరక్షణ కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఇంక్యుబేటర్ల కంటే ఈ రోబో చాలా భిన్నమైనది. గర్భాన్ని ధరించడం మొదలుకొని శిశువు జననం వరకు మొత్తం గర్భధారణ ప్రక్రియను ఈ రోబో అనుకరిస్తుంది. అంటే గర్భధారణ నుంచి ప్రసవం వరకు శిశువు పూర్తిగా హ్యూమనాయిడ్ రోబోలోని టెక్ గర్భంలో పెరుగుతుంది. ఈ ప్రాజెక్టులో కృత్రిమ గర్భ సాంకేతికత (ఆర్టిఫిషియల్ ఊంబ్ టెక్నాలజీ) ప్రధానమైనది. రోబో బొడ్డులో అమ్నియోటిక్ ద్రవంతో నింపిన కృత్రిమ గర్భం మానవ గర్భాన్ని అనుకరిస్తూ పిండం పెరుగుదలకు అనువైన పరిస్థితిని కల్పిస్తుంది. సహజంగా జన్మించే శిశువుకు జరాయువు (ప్లాసెంటా) ద్వారా పోషకాలు అందినట్టు ప్రెగ్నెన్సీ రోబోలో కృత్రిమ గర్భానికి జత చేసిన ట్యూబ్ ద్వారా శిశువుకు పోషకాలు అందుతాయి. కృత్రిమ గర్భ సాంకేతికత ఇప్పటికే పరిణితి చెందిన దశలో ఉన్నదని,



ఇప్పుడు దీన్ని రోబో ఉదరంలో అమర్చాల్సిన అవసరం ఉన్నదని, తద్వారా నిజమైన వ్యక్తి ఆ రోబోతో ఇంటరాక్ట్ అయి గర్భధారణకు, ఆ గర్భంలో పిండం పెరుగుదలకు వీలు కల్పించాల్సి ఉన్నదని డాక్టర్ జాంగ్ వివరించారు. నిజానికి ఇదేమీ పూర్తిగా కొత్త భావన కాదని, గతంలో కొందరు శాస్త్రవేత్తలు ఓ 'బయోబ్యాగ్'లో గొర్రెపిల్లను విజయవంతంగా పెంచారని, ఆర్టిఫిషియల్ ఊంబ్ ఆలోచనకు అప్పుడే బీజం పడిందని తెలిపారు. ప్రెగ్నెన్సీ రోబో ప్రొటోటైప్ (నమూనా) వచ్చే ఏడాది చివరి నాటికి సిద్ధమవుతుందని, అందుకు దాదాపు లక్ష యువాన్లు (రూ. 12.96 లక్షలు) ఖర్చవుతుందని అంచనా.

# మరో 15 రోజులే ఉన్నాయి..

# మా తలుపులు తెరిచే ఉంటాయి

**న్యూఢిల్లీ:** బిహార్ ముసాయిదా ఎన్నికల జాబితాలో సవరణలకు మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. అన్ని పార్టీలకు సమానంగా ఈసీ తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానులు ఉన్నా తమను సంప్రదించవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు సబంధించిన వివిధ అంశాలపై ఆదివారం మధ్యాహ్నం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రైవేసీని కాపాడాలన్నదే కారణమని సీఈసీ చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్‌ను ఎన్నికల కమిషన్ షేర్ చేయకపోవడంపై రాహుల్ గాంధీ సారథ్యంలోని పలు విపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవకతవకలు చోటుచేసుకోవడమే దానికి కారణమని తప్పుపట్టాయి. దీనిపీ సీఈసీ మాట్లాడుతూ, మెషీన్-రిడబుల్ ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి సుప్రీంకోర్టు 2019లో చాలా స్పష్టంగా చెప్పిందని, ఇందువల్ల ఓటర్ల ప్రైవసీకి భంగం కలుగుతుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొందని తెలిపారు. గత కొద్దిరోజులుగా పలువురు ఓటర్ల ఫోటోలు వాడుకుంటూ వాటిని మీడియాకు ఫార్వార్డ్ చేస్తుండటం చూస్తున్నామని, అలాంటప్పుడు మన తల్లులు, ఆడకూతుళ్ల ఫోటోలతో కూడిన సీసీటీవీ ఫుటేజ్‌ను కమిషన్ షేర్ చేయాలా? అని సీఈసీ




ప్రశ్నించారు.

**బెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌పై..**

పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎప్పుడు నిర్వహించాలనేది ఎన్నికల సంఘం నిర్ణయిస్తుందని, తగిన సమయంలో నిర్ణయాన్ని ప్రకటిస్తామని సీఈసీ తెలిపారు. ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఎన్నికల కమిషన్ పని అని ఒక ప్రశ్నకు సమాధానంగా జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

## మోదీ చాలా ప్రమాదకారి..

## గద్దె దింపాలి

సాసారాం: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారంనాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రశంసించడంపై



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రధాన మంత్రి 'చాలా ప్రమాదకర వ్యక్తి' అని, ఆయనను అధికారం నుంచి తొలగించాలని అన్నారు. బీహార్‌లోని సాసారాంలో ఆదివారంనాడు జరిగిన విపక్ష ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదని అన్నారు. దేశ స్వాతంత్ర్యానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొడగటం ఏమిటని ఖర్గే ప్రశ్నించారు. 'మీ వాళ్లెవరూ జైలుకు (స్వాతంత్ర్య పోరాటంలో) వెళ్లలేదు. ఉద్యోగాలు కావాలంటూ మీవాళ్లు బ్రిటిష్ వారికి దరఖాస్తులు చేసుకున్నారు. మేము వాళ్లతోనే ఉంటామని కూడా తెగేసి చెప్పారు. అలాంటి వ్యక్తుల పేర్లను ఎర్రకోట నుంచి ప్రధాని ప్రస్తావించడమంటే దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి ఆత్మలకు మీరేలాంటి సమాధానమిస్తారు' అని ఖర్గే నిలదీసారు. ఆ కారణంగానే ఆయన (మోదీ) చాలా ప్రమాదకరమైన వ్యక్తని తాను చెప్పగలనని అన్నారు. ప్రధాని మోదీని గద్దె దింపేంత వరకూ, బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వాన్ని తొలగించేంత వరకూ రాజ్యాంగానికి, ప్రజల హక్కులకు ముప్పు ఉంటుందని ఖర్గే అన్నారు. ప్రజల ఓట్లు, యువత ఉద్యోగాలు, రైతుల నుంచి ఎంఎస్‌పీని మోదీ దోచుకుంటున్నారని విమర్శించారు.

# భారత్‌కు మరో షాకిచ్చిన అమెరికా..

# ట్రంప్ ప్లాన్ అదేనా?


**ఢిల్లీ:** భారత్, అమెరికా మధ్య మాటల యుద్ధం కొనసాగు తున్న వేళ మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వాణిజ్య చర్చల కోసం భారత్‌కు రావాల్సిన అమెరికా బృందం ట్విస్ట్ ఇస్తూ.. తమ పర్యటనను రద్దు చేసుకుంది. ఈ మేరకు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. దీంతో, వారి తదుపరి పర్యటనపై సస్పెన్స్ నెలకొంది. వివరాల ప్రకారం.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా అ?ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్‌ను టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంతో భారత్‌పై అమెరికా భారీగా సుంకాల భారాన్ని మోపింది. ట్రంప్ ఇటీవల భారత్‌పై 50శాతం సుంకాలు విధించారు. పాత 25శాతం సుంకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. అదనపు 25% టారిఫ్‌లు ఈ నెల 27ను అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో సుంకాలు అమలులోకి రాకముందే.. అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపి మధ్యంతర ఒప్పందం చేసుకోవాలని ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో దీనికి సంబంధించి ఇప్పటికే ఇరు దేశాల ప్రతినిధుల మధ్య ఐదు దఫాలు చర్చలు జరిగాయి. ఆరో దఫా చర్చలకు అమెరికా ప్రతినిధులు ఈ నెల 25-29 మధ్య భారత్‌లో పర్యటించాల్సి ఉంది. ఈ దఫా చర్చల్లో భాగంగా.. వ్యవసాయం, పాడి పరిశ్రమ రంగాలకు సంబంధించిన చిక్కుముడులు వీడే అవకాశం ఉందని అందరూ భావించారు. అయితే, తాజాగా వారు ఆ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉంది. మరోవైపు.. చర్చలకు సంబంధించిన తదుపరి తేదీలను కూడా వారు




వెల్లడించలేదు. దీంతో, మరోసారి ఇరు దేశాల మధ్య చర్చలు ఉంటాయా? లేదా? అనే సందిగ్ధత నెలకొంది. ఒకవేళ చర్చలు విఫలమైతే.. భారత్‌పై టారీఫ్‌ల భారం పడే అవకాశం ఉంది. కాగా, భారత్‌పై సుంకాలు విధించాలనే ఆలోచనతోనే ట్రంప్ ఇలా ప్లాన్ చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, భారత్‌ను టార్గెట్ చేసి ట్రంప్ సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ దేశ ప్రజలకు సూచనలు చేశారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆయన మరోసారి అమెరికాలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు. ట్రంప్‌తో కూడా ఆయన భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య చర్చలు సఫలం అవుతాయా? అని అందరూ ఆసక్తికంగా ఎదురుచూస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

**న్యూఢిల్లీ :** వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించింది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్‌కు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో విశేష అనుభవం ఉంది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ



ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రానికి చెందిన అభ్యర్థిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి ఉంటారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో తాము విపక్షాలతో కూడా సంప్రదిస్తున్నామని, ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించాలని వారిని కోరుతున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభల్లో 786 మంది సభ్యులుండగా, ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడానికి కనీసం 394 ఓట్లు అవసరం. అయితే ఎన్డీఏ కూటమికి రెండు సభల్లో కలిపి 422 ఓట్లు ఉన్నాయి. దీంతో ఆ అభ్యర్థి ఎన్నిక నల్లేరు మీద బండిగా భావిస్తున్నారు. కాగా, ఇంతకుముందు ఉప రాష్ట్రపతిగా పనిచేసిన జగదీప్ ధన్‌ఖడ్ కూడా ఆ పదవికిలోకి రాకముందు గవర్నర్‌గా పనిచేశారు. ఈ ఎన్నికకు నామినేషన్ దాఖలుకు ఆగస్టు 21 ఆఖరు తేదీ. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖ నేతలు సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి దింపేందుకు సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కార్యాలయంలో సమావేశం కానున్నట్టు ఇండియా కూటమి తెలిపింది.

**'తమిళనాడు మోదీ'గా గుర్తింపు**

ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ 1957, అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. తమిళనాడులో ప్రభావవంతమైన గౌండర్ సామాజిక వర్గానికి చెందిన ఈ ఓబీసీ నేతకు ఆర్ఎస్ఎస్ నేపథ్యంతో పాటు రాజకీయాల్లో సుమారు 40 ఏండ్ల అనుభవం ఉంది. తమిళనాడు మోదీగా ఆయనను పిలుస్తారు. 2003 నుంచి 2006 వరకు ఆయన తమిళనాడు బీజేపీ అధ్యక్షునిగా పనిచేశారు. విశేష రాజకీయ అనుభవం ఉన్న ఆయన తమిళనాడులో రెండు సార్లు ఎంపీగా చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌గా 2024, జూలై 31న బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు 2023 ఫిబ్రవరి 18 నుంచి 2024 జూలై 30 వరకు జార?ండ్ గవర్నర్‌గా, 2024 మార్చి నుంచి జూలై వరకు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా 2024 మార్చి నుంచి ఆగస్టు వరకు పనిచేశారు.

## ఎస్ఐఆర్ అసలు రంగును బయటపెడతాం

ఢిల్లీ: బీహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని మరోసారి స్పష్టం చేశారు ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ద్వారా ఉన్న ఓటర్లను తొలగించి కొత్త వారిని చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, దేశం ఎక్కడ ఓట్ల



చోరీ జరిగినా అడ్డుకుంటామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదని, తాను ప్రెస్‌మీట్ పెడితే అఫిడవిట్ ఈసీ అడుగుతోందని విమర్శించారు. ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదని ధ్వజమెత్తారు రాహుల్. మీ ఓట్లను దొంగిలించి.. ఎన్నికల్లో గెలిచి దేశ సంపదను సంపన్నులకు అందిస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో చేస్తున్న ఎస్ఐఆర్ అసలు రంగు బయటపెడతామని రాహుల్ హెచ్చరించారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం( ఆగస్టు 15వ తేదీ) మరోసారి విచారించిన సుప్రీంకోర్టు.. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం. ఈ అంశానికి సంబంధించి గురువారం(ఆగస్టు 14వ తేదీ) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 22 లక్షల మందిని చనిపోయారన్న కారణంతో తొలగించడాన్ని సైతం? ప్రశ్నించింది. బూత్ లెవెల్ స్థాయిలో దీనిని ఎందుకు బహిర్గతం చేయలేదని నిలదీసింది. పౌరుల హక్కు రాజకీయ పార్టీలపై ఆధారపడటం మాకు ఇష్టం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'భారత ఎన్నికల కమిషన్ వాదనలను మేము పూర్తిగా విన్నాం. విచారణ సమయంలో, ఈ క్రింది దశలను అంగీకరించారు. 2025 జాబితాలో పేర్లు కనిపించినప్పటికీ, తాజాగా జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల జాబితాను జిల్లా స్థాయి వెబ్‌సైట్‌లలో ప్రదర్శించాలి' అని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది.

## కశ్మీరులో మరో మేఘ విస్ఫోటం..

శ్రీనగర్ : ఈ నెల 14న కురిసిన కుంభవృష్టి నుంచి జమ్ముకశ్మీరులోని కిష్టార్ తేరుకోకముందే, శని-ఆదివారాల మధ్య రాత్రి కథువా జిల్లాలో మేఘ విస్ఫోటం(క్లౌడ్ బరస్ట్) సంభవించింది. దీంతో ఏడుగురు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు. కథువా జిల్లా అభివృద్ధి కమిషనర్ రాజేశ్ శర్మ, ఇతర ఉన్నతాధికారులు,



పోలీసులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు. జోధ్ ఘాటీ గ్రామానికి ఇతర ప్రాంతాలతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఇళ్లు దెబ్బతిన్నాయి. జంగ్లోటే ప్రాంతంలో కొండచరియ విరిగిపడటంతో ఇద్దరు మరణించారు. జోధ్ ఘాటీలో గాయపడిన ఐదుగురిని దవాఖానకు తరలించినట్లు అధికారులు చెప్పారు. కొండచరియలు విరిగిపడటంతో బగర్డ్, చాంగ్డా, దిల్వాన్-హుట్లి గ్రామాలు కూడా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలు కురియడంతో చెరువులు, కుంటలు నిండిపోయాయి, ఉఝ్ నది ప్రమాద స్థాయికి సమీపంలో ప్రవహిస్తున్నది. చెరువులు, కుంటలు, కాలువలకు దూరంగా ఉండాలని ప్రజలను అధికారులు కోరారు. కుంభవృష్టి వల్ల ప్రాణ నష్టం సంభవించడంపై జమ్ముకశ్మీరు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు తెలియజేశానని చెప్పారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు ఆర్థిక సాయాన్ని సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.1 లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. కిష్టార్‌లో ఈ నెల 14న కురిసిన కుంభవృష్టి వల్ల దాదాపు 60 మంది మరణించారు, అనేక మంది గల్లంతయ్యారు.

# ఎత్తిపోతలు ఎప్పుడు?

-మొదటిపేజీ తరువాయి

పంపింగ్‌ను మాత్రమే ప్రారంభించడం గమనార్హం.

**మిడ్ మానేరుకు తరలింపులో తీవ్ర ఆలస్యం**

మిడ్‌మానేరు నుంచి ఎగువన ఉన్న అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ జలాశయాల్లోకి నీళ్లను ఎత్తిపోసే ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. వాస్తవానికి శ్రీరామ్‌సాగర్‌కు గత మూడు రోజులుగా భారీ వరద వస్తున్నా ఫ్లడ్ ఫ్లో కెనాల్ (ఎఫ్ఎఫ్‌సీ) ద్వారా గ్రావిటీతో మిడ్‌మానేరు జలాశయానికి నీళ్లను తరలించడంలో తీవ్ర ఆలస్యం జరిగింది. ఆదివారం సాయంత్రం ఎల్ఎఫ్‌సీ ద్వారా 10,000 క్యూసెక్కులను విడుదల చేయగా, ఇంకా ఆ నీళ్లు మిడ్‌మానేరుకు చేరుకోలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నంది పంప్‌హౌస్ ద్వారా 12,600 క్యూసెక్కులను మేడారం రిజర్వాయర్‌లోకి, అక్కడి నుంచి గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా అంతే నీళ్లను మిడ్‌మానేరు జలాశయంలోకి ఎత్తిపోస్తున్నారు. నంది, గాయత్రి పంప్‌హౌస్‌లలో చెరో ఏడు చొప్పున మొత్తం 14 పంపులుండగా, చెరో 4 పంపులతో నీళ్లను పంపింగ్ చేస్తున్నారు. దీంతో మిడ్‌మానేరు జలాశయం నిల్వ సామర్థ్యం 27.5 టీఎంసీలకు గాను 11.13 టీఎంసీలకు చేరింది.

**మిడ్ మానేరు నుంచి ఎప్పుడు?**

మిడ్‌మానేరు నుంచి నీళ్లను ఏకకాలంలో సమాంతరంగా అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌తో పాటు మరో లింక్ ద్వారా మలకపేట, అప్పర్ మానేరుకు ఎత్తిపోసేందుకు వీలుండగా, ఇంకా ఆ ప్రక్రియను ప్రారంభించలేదు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఈ ఆన్‌లైన్ రిజర్వాయర్లలో ప్రస్తుతం నిల్వలు అడుగంటిపోయి ఉన్నా పంపింగ్ ప్రారంభించకపోవడం గమనార్హం.



**ప్రాజెక్టులకు వరద ఇలా..**

రాష్ట్రంలో మంజీరపై ఉన్న సింగూరు ప్రాజెక్టుకు శనివారం సాయంత్రం 6 గంటలకు 31,412 క్యూసెక్కుల వరద రాగా, ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి 28,357 క్యూసెక్కులకు తగ్గిపోయింది. జలాశయం నిల్వ సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 20.37 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 43,244 క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న నిజాంసాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 17.8 టీఎంసీలు కాగా, 49,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో ప్రస్తుతం నిల్వలు 12.88 టీఎంసీలకు చేరాయి. ఇక గోదావరి ప్రధాన పాయపై ఉన్న శ్రీరామ్‌సాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, ప్రాజెక్టుకు 1.51 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో నిల్వలు 66.23 టీఎంసీలకు పెరిగాయి. మరో రెండురోజుల్లో శ్రీరామ్‌సాగర్ గేట్లు ఎత్తే అవకాశం ఉంది.

**అప్పుడే కడెం, ఎల్లంపల్లి గేట్లు కిందకి..**

కడెం నదిపై ఉన్న కడెం ప్రాజెక్టుకు వస్తున్న వరద ప్రవాహం శనివారంతో పోల్చితే ఆదివారానికి 1.33 లక్షల క్యూసెక్కుల నుంచి 4,632 క్యూసెక్కులకు తగ్గిపోవడంతో గేట్లను కిందికి దించేశారు. జలాశయం గరిష్ట నిల్వ సామర్థ్యం 4.7 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.17 టీఎంసీల నిల్వలను కొనసాస్తూ 299 క్యూసెక్కులను కాల్వకు విడుదల చేస్తున్నారు. శ్రీరామ్‌సాగర్, కడెంకి దిగువన గోదావరి ప్రధాన పాయపై ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చే వరద సైతం 2.15 లక్షల క్యూసెక్కుల నుంచి 28,460 క్యూసెక్కులకు పడిపోవడంతో గేట్లను మూసివేశారు. జలాశయం నిల్వ సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా 18.31 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 12,600 క్యూసెక్కులను మేడారం రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తున్నారు. అక్కడి నుంచి గాయత్రి పంప్‌హౌస్ ద్వారా 9,390 క్యూసెక్కులను మిడ్‌మానేరు రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నారు. మిడ్‌మానేరు నుంచి నీళ్లను ఎత్తిపోస్తే అనంతగిరి రిజర్వాయర్ కింద 40వేల ఎకరాలు, రంగానాయకసాగర్ కింద 1.10 లక్షల ఎకరాలు, మల్లన్నసాగర్ కింద 2.96 లక్షల ఎకరాలు, కొండపోచమ్మసాగర్ కింద 2.85 లక్షల ఎకరాలు, అప్పర్ మానేరు కింద 16,085 ఎకరాలకు ప్రస్తుత ఖరీఫ్‌లో సాగునీరు అందే అవకాశం ఉంది.

**కృష్ణా జలాశయాలు కళ కళ**

కృష్ణా పరీవాహకంలో రాష్ట్రంలో మొత్తం 649.53 టీఎంసీల సామర్థ్యంతో 30 రిజర్వాయర్లుండగా, 584.65 టీఎంసీల నిల్వలతో అన్నీ జలకళను సంతరించుకున్నాయి. కానీ గోదావరి పరీవాహకంలో మొత్తం 419.81 టీఎంసీల సామర్థ్యంతో 57 జలాశయాలుండగా, కేవలం 191.69 టీఎంసీల నిల్వలతో వెలవెలబోతుండటం గమనార్హం. నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో నీళ్లను నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో 33.18 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని రాష్ట్రం తాత్కాలికంగా కోల్పోయింది. సింగూరు జలాశయానికి ఏ క్షణంలోనైనా గండిపడవచ్చనే హెచ్చరికలున్న నేపథ్యంలో 21 టీఎంసీలకు మించి నీళ్లను నిల్వ చేయడం లేదు. కాగా నీటి నిల్వలకు అవకాశం ఉన్న జలాశయాలూ ఖాళీగా ఉండడం గమనార్హం.

# ఆందోళనకరంగా ఆత్మహత్యలు



**హైదరాబాద్:** దేశంలో ఆందోళనకర స్థాయిలో ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. అత్యధికంగా ఆత్మహత్యలు నమోదవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉండటం గమనార్హం. దేశంలో 2018 నుంచి 2022 వరకు నమోదైన ఆత్మహత్యల వివరాలను నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) వెల్లడించింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో 2018లో 7,845 మంది ఆత్మహత్యలు చేసుకోగా, 2019లో 7,675, 2020లో 8,058, 2021లో ఏకంగా 10,171 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2022లో ఆ సంఖ్య 9,980గా నమోదైంది. ఐదేళ్లలో 43,729 మంది ఆత్మహత్యలు చేసుకోగా ఏటా సగటున 8,746 మంది ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. వీరిలో ఆర్థిక, కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో క్షణికావేశంలో ప్రాణాలు తీసుకున్న విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారు. ఇటీవల రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానమిచ్చింది. దక్షిణాది రాష్ట్రాల్లో ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలోని తొలి ఐదు రాష్ట్రాల జాబితాలో తెలంగాణతో పాటు కేరళ, తమిళనాడు కూడా ఉండడం గమనార్హం. కాగా 2023 నుంచి 2025 వరకు జరిగిన ఆత్మహత్యల వివరాలను ఎన్‌సీఆర్‌బీ వెల్లడించలేదు.

**దేశంలో ఐదేళ్లలో 7.62 లక్షల ఆత్మహత్యలు**

ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం 2018లో దేశవ్యాప్తంగా 1,34,516 ఆత్మహత్యలు (రేటు 10.2) నమోదు కాగా, 2022లో ఆ సంఖ్య 1,70,924 (రేటు 12.4)గా నమోదైంది. ఆందోళనకర స్థాయిలో ఈ ఐదేళ్లలో మొత్తం 7,61,648 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంటే దేశంలో లక్ష జనాభాకు సగటున 11.26 రేటుతో ఆత్మహత్యలు నమోదయ్యాయన్న మాట. లక్ష జనాభాను పరిగణనలోకి తీసుకొని లెక్కలేస్తే సిక్కిం రాష్ట్రంలో అత్యధికంగా ఐదేళ్లలో సగటున 37.5 రేటు నమోదైంది. 26.42 రేటుతో ఛత్తీస్‌గఢ్ తర్వాతి స్థానంలో ఉంది. మూడో స్థానంలో కేరళ (25.44)ఉండగా, నాలుగో స్థానంలో (23.3) తెలంగాణ, ఐదో స్థానంలో తమిళనాడు (21.8) ఉన్నాయి.

**నిరుద్యోగం, కుటుంబ సమస్యలూ కారణం..**

నిరుద్యోగం, కుటుంబ సమస్యలు, మానసిక ఒత్తిడి ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా గుర్తించగా.. పంటలు సరిగా పండక పోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు. మానసిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య కూడా దేశంలో ఏయేటికాయేడు పెరుగుతోంది. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కలిపి మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడిన వారి సంఖ్య 2018లో 10,134 మంది ఉంటే 2022లో ఆ సంఖ్య 14,600గా నమోదైంది. తెలంగాణలో ఐదేళ్లలో 2,590 మంది మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. కాగా కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్‌లలో ఆత్మహత్యల రేటు అధికంగా ఉండగా, లక్షద్వీప్‌లో అతి తక్కువగా నమోదైంది.

**ఆత్మహత్య ఆలోచనల నుంచి మళ్లిస్తున్న టెలి మానస్**

చిన్న సమస్యను సైతం పెద్దగా ఆలోచించి ఆత్మహత్య వైపు అడుగువేసే ధోరణి పెరుగుతుండడంపై కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యను నివారించేందుకు వీలుగా 2022 అక్టోబర్‌లో 'నేషనల్ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రాం (టెలి%-%మానస్)'ను ప్రారంభించింది. ప్రస్తుతం దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 53 టెలి మానస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. మొబైల్ యాప్, వీడియో కన్సల్టేషన్ సౌకర్యాలు కూడా అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణలోని ఎర్రగడ్డ మానసిక వైద్య ఆసుపత్రిలో మానస్ కేంద్రం ఏర్పాటు చేయగా, ఈ కేంద్రానికి ఇప్పటివరకు 1,61,477 ఫోన్‌కాల్స్ వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఫోన్ రాగానే మానసిక నిపుణులు బాధితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, ఆత్మహత్య ఆలోచనల నుంచి దూరం చేస్తున్నట్లు వివరించింది. దేశ వ్యాప్తంగా 53 టెలీ మానస్ కేంద్రాలకు ఇప్పటి వరకు 24.52 లక్షల కాల్స్‌ను వచ్చాయి.

## రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ధ్వజం



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో బీహార్‌లో కోట్ల రూపాయలతో కాంగ్రెస్ ప్రకటనలు ఇస్తుంది. తెలంగాణ రైతులకు, ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందించేందుకు మాతరం డబ్బులు లేవు. కానీ వేరే రాష్టాల్లో కోట్ల రూపాయలతో ప్రకటనలకు సర్కార్ సొమ్ము ఖర్చు చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. నాడు పాఠశాలలు మొదలైన నాడే పాఠ్యపుస్తకాలు ఇచ్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. కాంగ్రెస్ పాలనలో పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా పాఠ్యపుస్తకాల జాడలేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భోజనానికి పైసలు లేవు. కేజీబీవీలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలకు నిధులు లేవు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం ఎక్స్-రే మిషిన్లు రిపేర్ చేయించడానికి డబ్బులు లేవు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడానికి రూపాయలు లేవు. తెలంగాణ రాష్ట్రంలోని పత్రికలకు, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు లేవు. కానీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా కోట్ల రూపాయల తెలంగాణ ప్రజల సొమ్మును బీహార్ ఎన్నికల ప్రకటనల కోసం రేవంత్ సర్కార్ ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే సబిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చారిత్రక భవనానికి రాజసం ఉట్టిపడేలా..

-మొదటిపేజీ తరువాయి

ఇనుమడింపజేసేలా పచ్చిక బయళ్లు లేకపోవటం వెలితిగా ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ప్రధాన భవనానికి అతి చేరువలో ఉన్న ఇతర భవనాలను తొలగించి.. కొంచెం దూరంగా, క్రమపద్ధతిలో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ్యులు, మండలి సభ్యులు, వీఐపీలకు ఆ భవనంలో చాలినన్ని వసతులు లేవని, అందుకు ప్రత్యేకంగా మరో భవనం నిర్మించి వసతులు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రోడ్లు, భవనాల శాఖ ఓ బృహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తోంది.

**ఉద్యానవన శాఖ స్థలాన్ని సేకరించి..**

శాసన మండలి కూడా శాసనసభ ఉన్న ప్రధాన భవనంలోకే మారనుంది. ఇప్పటికే పాత అసెంబ్లీ హాల్‌కు పూర్తిస్థాయిలో మరమ్మతు చేసి పునరుద్ధరించారు. ప్రస్తుతం జూబ్లీహాలు వెనకవైపు కొనసాగుతున్న మండలి ప్రాంగణాన్ని ఖాళీ చేయనున్నారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తాన్ని రీమోడలింగ్ చేయబోతున్నారు. ఇందుకోసం ఉద్యానవన విభాగం ఆదీనంలోని స్థలాలను సేకరించి దానికి మరోచోట ప్రత్యామ్నాయ స్థలాన్ని ఇచ్చి ఇక్కడ నుంచి తరలించాలని నిర్ణయించారు. అలా సేకరించిన నర్సరీ, ఉద్యానవన స్థలాలను కొత్త నిర్మాణాలకు వాడబోతున్నారు. జూబ్లీహాలు భవనానికి కూడా వారసత్వ హోదా ఉండటంతో దానిని తొలగించే వీలులేదు. దీంతో ఆ భవనాన్ని రీమోడలింగ్ చేయబోతున్నారు. దాని చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాలను కూడా వినియోగించుకోనున్నారు. ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా భారీ పార్కింగ్ యార్డును రూపొందించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. సాధారణ పార్కింగ్ స్థలం వాహనాలకు సరిపోని పక్షంలో ప్రత్యేకంగా పార్కింగ్ టవర్‌ను నిర్మించే యోచనలో ఉన్నారు. మొత్తంమీద వాహనాలను ప్రధాన భవనం ఛాయల్లో పార్క్ చేయకుండా చేస్తారు. ఇక పార్టీల శాసనసభా పక్ష కార్యాలయాలు, ప్రింటింగ్ ప్రెస్ ఉన్న భవనాలు తొలగించి ఆ ప్రాంతాన్ని లాన్‌గా మార్చబోతున్నారు. ముందు వైపు, ఆ చుట్టు పక్కల ఎలాంటి ఇతర నిర్మాణాలు లేకుండా క్రమబద్ధం చేస్తారు.

**వాటికీ రీమోడలింగ్..**

ఇక పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం, జవహర్ బాలభవన్, హెల్త్ మ్యూజియంలు వినియోగంలో లేవు. వాటిని కూడా రీమోడలింగ్ చేయటం ద్వారా ఎలాంటి అవసరాలకు వినియోగించవచ్చనే విషయంలో ప్లాన్ చేస్తున్నారు. వీఐపీలకు, సందర్శకులకు వేర్వేరు ప్రధాన ద్వారాలు ఏర్పాటు చేయబోతున్నారు.

పార్లమెంట్‌లో ఉన్న సెంట్రల్ హాల్ మాదిరిగా ఇక్కడ కూడా అలాంటి హాల్ నిర్మాణం, అక్కడ శాసన సభ్యులు కలసి కూర్చుని మాట్లాడుకోవడానికి వీలుగా ఏర్పాట్లు, సమావేశాల నిర్వహణకు వినియోగించుకునేలా నిర్మాణం చేయనున్నారు. దీనికి సంబంధించి అధికారులు మూడు రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వీటిల్లో ముఖ్యమంత్రి ఆమోదించే ప్రణాళిక ప్రకారం త్వరలో నిర్మాణాలు ప్రారంభించనున్నారు.

## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి



-మొదటిపేజీ తరువాయి

ఇళ్ల నిర్మాణం నాణ్యతలో రాజీ పడొద్దన్నారు. "ఇప్పటికే హైదరాబాద్.. ఐటీ, ఫార్మా రంగాల్లో దూసుకెళ్తోంది. నిర్మాణం రంగంలోనూ దూసుకుపోతోంది. అంతర్జాతీయ విమానాశ్రయాలు, జాతీయ రహదారులు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తోంది. వరంగల్‌లో విమానాశ్రయం రాబోతోంది. ఆదిలాబాద్‌లోని డిఫెన్స్ ఎయిర్‌పోర్టును ప్రజా ఎయిర్‌పోర్టుగా మారుస్తున్నాం. ఎంఎంటీఎస్ రైళ్లను ఏసీ రైళ్లుగా మారుస్తాం. సాంకేతిక కారణాలతో మెట్రో పెండింగ్‌లో ఉంది. దాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం. సికింద్రాబాద్‌లో రూ.720 కోట్లతో రైల్వే పనులు చేస్తున్నాం. హైదరాబాద్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పూర్తి చేస్తాం"అని కిషన్‌రెడ్డి

## ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు..
## రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష

-మొదటిపేజీ తరువాయి



సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజాధనం వృథా అవుతోందన్నారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉటంకిస్తూ తాను రెండేళ్ల క్రితమే అసెంబ్లీలో ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించానని గుర్తుచేశారు. అయినా, రేవంత్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు పీఆర్ కోసం ఖర్చు చేసి, ఇప్పుడు తీవ్రమైన న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంటోందని, చివరికి అధికారులు కూడా దీన్ని అంగీకరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారు చేసిందని.. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. కొంతమంది తమ భూములు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రాగానే హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన ప్రతి ఎకరాన్ని తిరిగి రైతన్నలకు ఇస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు స్నేహితుల కోసం అవే భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వారిని నిండా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్మా సిటీ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో మౌలిక వసతుల కల్పనను ప్రారంభించినా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కనపెట్టి, ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పేరుతో భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్‌కు మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, దాంతో ప్రజలు, ముఖ్యంగా రైతులు నష్టపోతారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.

# అర్ధరాత్రి అయినా యూరియా ఇవ్వాల్సిందే.

**మక్తల్ మండలానికి కన్నా నర్వకు అధికంగా యూరియా సరఫరా చేసాం..**
**రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదు..**
**తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి..**




**నారాయణపేట,ఆగస్టు17(సూర్య రేఖ):** వివిధ గ్రామాల నుంచి యూరియా కోసం ప్రాథమిక సహకార కేంద్రానికి వచ్చిన ప్రతి రైతుకు అర్ధరాత్రి అయి నాసరే యూరియాను ఇవ్వవలసిందేనని క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సహకార సంఘం సిబ్బందిని ఆదేశించారు.ఆదివారం నర్వ మండల కేంద్రంలోని సహకార సంఘానికి యూరియా కోసం సొసైటీ ముందు గుమ్మిగుడి బారులు తీరిన రైతులను గమనించిన మంత్రి యూరియా పంపిణీ పరిశీలించారు.మక్తల్ నియోజకవర్గంలో ఏడు మండలాల కంటే నర్వ మండలానికి 20% యూరియాను అధికంగా కేటాయించడం జరిగిందని యూరియాను స్టాక్ ఉంచుకొని రైతులకు పంపిణీ విషయంలో రైతులను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.యూరియా పంపిణీ చేసిన స్టాక్ రిజిస్టర్ ను,నిలువ ఉన్న యూరియాను పరిశీలించారు.యూరియా పంపిణీ విషయంలో సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని రైతులు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. యూరియా స్టాక్ ఉన్న,సరిపడా స్టాఫ్ ఉన్న పంపిణీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని సిబ్బందిని నిలదీశారు. సిబ్బందికి శివవర్ధన్ రెడ్డికి సంబంధించిన లంకాల గ్రామానికి చెందిన అనుగొండ శ్రీనివాస్‌రెడ్డికి సంబంధించిన ఎలాంటి డీటెయిల్స్ ఆన్లైన్ లో నమోదు చేయకుండా,ఓటీపీ తీసుకోకుండా 20 సంచుల యూరియాను ఇవ్వడంతో రైతులు సిబ్బందిని నిలదీశారు.ఉదయం నుంచి కూర్చున్నా తమకు ఇవ్వకుండా ఎలాంటి పుస్తకాలు,ఆధార్ కార్డు,లేకుండా యూరియా ఎలా ఇచ్చారని సిబ్బందిని నిలదీశారు.ఈ విషయాన్ని రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి సిబ్బందిని బయటకు పిలిపించి లైన్లో ఉన్న వారికి కాకుండా ఆయనకు యూరియా ఎందుకు ఇచ్చారని బంధువులకు,చుట్టాలకు యూరియా ఇవ్వడమేంటని ప్రశ్నించారు.అలాంటి పొరపాట్లను జరగకుండా చూసి లైన్లో నిల్చున్న ప్రతి రైతుకు యూరియాను అందించే వరకు ఎవరు ఇళ్లకు వెళ్ళవద్దని సిబ్బందిని ఆదేశించారు.ఈ విషయంలో సీఈవో ఉదయ్ కుమార్ వద్ద మంత్రి ఫోన్లో మాట్లాడుతూ ఇంతమంది రైతులు సొసైటీ వద్ద యూరియా కోసం నిలబడి ఇబ్బందులు పడుతూ గందరగోళం జరుగుతున్నా కార్యాలయానికి రాకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఉదయ్ కుమార్ జనరల్ హాలిడే కావడంతో రాలేదని మంత్రికి చెప్పడంతో ఆగ్రహించిన మంత్రి అందరూ కలెక్టర్లు అధికారులు ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి సైతం వర్షాలకు లెక్కచేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తుంటే మీకు మాత్రం హాలిడే నా అని సీఈఓ ఉదయ్ కుమార్ ను నిలదీశారు.ఏది ఏమైనా లైన్లో నిల్చు న్న ప్రతి ఒక్కరికి యూరియాని అందించిన తర్వాతే సిబ్బంది వెళ్లిపోవాలని ఆదేశించారు. వచ్చిన రైతులకు యూరియాను పంపిణి చేసేంతవరకు సహకార సంఘం వద్దనే ఉండి పంపిణీ చేయించాలని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ కి చెప్పి మంత్రి వెళ్ళి పోయారు.

## కూలిన వంతెనపై ప్రవహిస్తున్న నీటి ఉధృతిని సమీక్షించిన ఎస్సై,మండల ఇంచార్జి



**మందమర్రి,ఆగస్టు17(సూర్యరేఖ)** మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో భారీగా కురిసిన వర్షాలకు పెద్ద వాగుపై కూలినవంతెన పై పొంగి వరద నీరు ప్రవహిస్తుండటంతో పట్టణ ఎస్సై రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ మందమర్రి మండల ఇన్చార్జి కడారి జీవన్ కుమార్ లు వరద పరిస్థితిని పరిశీలించి గ్రామ రైతులను గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు.వాగు దాటడం ప్రమాదం పొంచి ఉన్నందున మూగజీవాలు రైతులు తాత్కాలికంగా రాకపోకలని నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల నిర్వాహణ




**మందమర్రి,ఆగస్టు17 (సూర్యరేఖ)** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని గౌడ సోదరులు ఉత్సవాల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ కార్పొరే షన్ చైర్మన్, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఉన్న గౌడ సోదరులు కులస్తులు గీతా కార్మికులు ప్రతి మండలంలో ప్రతి పట్టణాలలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మంద మర్రి పట్టణంలో ఉదయం 10 గంటలకు రేణుక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గౌడ సోదరులు రావలసిందిగా మంచిర్యాల జిల్లా గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేశ్వర గౌడ్ లు కోరారు.

# ఈ సంక్షోభాన్ని దాటేదెలా?



రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు ఆపాలంటూ వరస బెదిరింపులతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌ను లొంగదీసుకోవాలని చూస్తున్న తరుణంలో మన విదేశాంగ శాఖ తొలిసారి నేరుగా బదులీయటం కీలక పరిణామం. దీనికి రెండురోజుల ముందు స్థానిక తయారీ ఉత్పత్తుల్ని, సరుకుల్ని కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ పౌరులకు పిలుపునిచ్చారు. అమెరికాలో గత కొన్ని దశాబ్దాలుగా అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తూ వచ్చిన అస్తవ్యస్త విధానాల పర్యవసానంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి ట్రంప్ అమలుచేసిన తప్పుడు నిర్ణయాలు తోడై ఆర్థికవ్యవస్థను ఊపిరాడకుండా చేస్తున్నాయి. వాటి నుంచి బయటపడటం కోసం ఆయన ప్రపంచ దేశాలపై ఆర్థిక దండయాత్ర మొదలుపెట్టారు. చైనాపై 145 శాతం సుంకాల మోత మోగించటంతో మొదలుపెట్టి తన సన్నిహిత దేశాలపై సైతం దాదాపు 50 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించి, అనంతరకాలంలో వెనక్కితగ్గారు. ఈ దశలో ఆయన మన జోలికి రాలేదు. మోదీతో 2016 నుంచీ ఉన్న సాన్నిహిత్యంతో ఆయన తాను చెప్పినట్టు వింటా రని ట్రంప్ భ్రమపడ్డారు. తీరా కథ అడ్డం తిరిగేసరికి ఆగ్రహోదగ్రుడవుతున్నారు. అందుకే కావొచ్చు... జపాన్, దక్షిణ కొరియా, వియత్నాం, బంగ్లాదేశ్, ఇండొనేసియాలపై 15%-%20 శాతంమధ్య సుంకాలు విధించిన పెద్ద మనిషి మన దగ్గరకొచ్చేసరికి ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు ఆపకపోతే మరిన్ని రెట్లు పెంచుతానని హెచ్చరించారు. స్వదేశంలో సంపన్నులకూ, పారిశ్రామికవేత్తలకూ లక్షల కోట్ల డాలర్ల పన్ను రాయితీలు ప్రకటించి, ప్రపంచ దేశాలపై అదనపు సుంకాలు విధించటం ద్వారా ఆ లోటును భర్తీ చేసుకోవాలన్నది ఆయన పథకం. దీన్ని చూసీచూడనట్టు వూరుకుంటే ఈ బాణీయే కొనసాగిస్తారు. అమెరికా పాటించే ద్వంద్వ ప్రమాణాలు ఎవరికీ తెలియనివి కాదు. కానీ ట్రంప్ మరింత నిస్సిగ్గుగా వాటిని ఆచరిస్తున్నారు. ఒకపక్క తమ అణు పరిశ్రమలకు కావాల్సిన యురేనియం హెక్సాఫ్లోరైడ్ అయినా, విద్యుత్ వాహనాల తయారీలో అవసరమైన ప్లాటినం రకానికి చెందిన రసాయన మూలకం పలాడియం, ఎరువులు, రసాయనాలు వంటివి రష్యా నుంచి ఇప్పటికీ దిగుమతి చేసుకుంటూ... మనం మాత్రం ముడి చమురు కొనకూడదని శాసిస్తున్నారు. అందుకే మోదీ స్వదేశీ ఉత్పత్తుల్నీ, సరుకులనూ కొనటం అత్యవసరమని ప్రజలకు పిలుపునిచ్చారు.

వర్తమాన తరుణంలో స్వదేశీ నినాదం సరైనది. అయిదేళ్లక్రితమే మోదీ ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడారు. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఈ విషయంలో పెద్దగా చేసిందేం లేదు. అంతక్రితం ఉన్న యూపీఏ ప్రభుత్వం గురించి చెప్పనవసరం లేదు. గతంలో ప్రణాళికా సంఘం, ఇప్పుడు నీతి ఆయోగ్... అలాగే సాంకేతిక నిపుణుల మాట చెల్లుబాటవుతూ వచ్చింది. ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ ఈ విషయంలో ప్రభుత్వాన్ని గతంలో పలుమార్లు తీవ్రంగా తప్పుబట్టింది. కానీ మారిందేమీ లేదు. ట్రంప్ ఒక్కరే కాదు...బ్రిటన్, ఈయూలు సైతం తమ వినియోగవస్తువులపై, యంత్ర పరిక రాలపై సుంకాలు తగ్గించమంటున్నాయి. అందుకు తలొగ్గితే మన సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) దెబ్బతింటాయి. అమెరికా ఒత్తిళ్లకు లొంగితే మన సాగు రంగం, పాడి పరిశ్రమ రంగం ఇబ్బందుల్లో పడతాయి. ఆ రెండు రంగాలపైనా 70 కోట్లమంది ప్రజానీకం ఆధారపడతారు. ఇవిగాక జన్యుమార్పిడి చేసిన మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతి చేసుకోవాలని అమెరికా కోరుకుంటోంది. ఇది ప్రమాదకరం. వాటి సంగతలావుంచి వర్తమాన అనిశ్చిత వాతావరణంలో మనమే కాదు...దేశాలన్నీ ఆత్మరక్షణ బాటపట్టాయి. తమ దేశానికొచ్చే విదేశీ సరుకుపై అధిక సుంకాలు విధించటం, విదేశాలకు ఎగుమతయ్యే తమ సరుకుకు తక్కువ సుంకాల కోసం ఒత్తిళు తీసుకురావటం రివాజైంది. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండ క్టర్‌లు, రక్షణ, సౌరశక్తి రంగాలకు పెద్దయెత్తున ప్రోత్సాహకాలు ఇవ్వాల్సివుంది. పెంచిన సుంకాల పరిధిలో ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, ఇంధన ఉత్పత్తులు వగైరాలను ట్రంప్ మినహాయించారు. 'జాతీయ ప్రయోజనాల రీత్యా' ఈ నిర్ణయం తీసుకున్నారట. కానీ ఆ ఉత్పత్తుల ధరల్ని పెంచటం ద్వారా అదనపు రాబడికి వ్యూహరచన చేస్తే అమెరికా సృష్టించదల్చుకున్న సంక్షోభంనుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే వాటికి మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తేనే ఇదంతా సాధ్యం. ఇప్పటికే స్వావలంబన దిశగా అడుగులేసివుంటే వేరుగా వుండేది. ఇప్పటికిప్పుడు తీసుకునే చర్యల నుంచి వెంటనే ఫలితాన్ని ఆశించలేం. ఈలోగా అమెరికా కోరుతున్నదేమిటో, మన తిరస్కరణకు కారణమేమిటో పార్లమెంటు వేదికగా తేటతెల్లం చేయాలి. అది జరిగితేనే ప్రజలు మరింత దృఢంగా మద్దతిస్తారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షుడు మాణిక్ రెడ్డి



**శంకర్పల్లి,ఆగస్టు17(సూర్య రేఖ)** శంకర్పల్లి మండల పరిధి మోకిలా గ్రామంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాములు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షుడు మాణిక్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ..ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని కోరారు.రాజకీయంలో కూడా ఇంకా ఎన్నో పదవులు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవింద్,బాలకృష్ణ సురేష్ మహిపాల్ రెడ్డి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం వర్షాన్ని లెక్కచేయకుండా పడిగాపులు కాస్తున్న రైతులు



**నారాయణపేట,ఆగస్టు17(సూర్య రేఖ):** నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం దగ్గర యూరియా కోసం ఆధార్ కార్డులు పాస్ బుక్కులు క్యూలో పెట్టి అన్న దాతలు పడిగాపులు కాశారు. సాయంత్రం వరకు సింగిల్ విండో కార్యాలయం వద్ద యూరియాకు రైతులు ఎగబడ్డారు.రైతులు,సిబ్బంది మధ్య చిన్నపాటి తోపులాట చోటుచేసుకుంది.నర్వ సింగిల్ విండో కార్యాలయం వద్ద ఆదివారం యూరియా కోసం రైతులు పడిగాపులు కాశారు.సహకార సంఘంలో యూరియా నిల్వ ఉన్నదని సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం 6 గంటల నుండే ఒక్కసారిగా రైతులు ఎగబడ్డారు.యూరియా కొరకు కార్యాలయం వద్దకు దూసుకురావడంతో గందరగోళం ఏర్పడింది. పలుకుబడి ఉన్నవారికే యూరియాను ఇస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,రైతులు సిబ్బందిపై మండిపడ్డారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట లయన్ లింగమూర్తికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపన్యాస అవార్డు ప్రధానోత్సవం







**చేగుంట,ఆగస్టు17 (సూర్యరేఖ)** లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట డిఎస్ లింగమూర్తి డిస్ట్రిక్ట్ ఇన్స్టలేషన్ కొంపల్లి కెవిఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో 320 డి స్వాతంత్ర దినోత్సవం (జననీ జన్మ భూమిశ్చ) లో భాగంగా ఉపన్యాస పోటీలో అవార్డ్ అందుకోవడం జరిగింది.ఈ అవార్డును ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ పీఎంజేఫ్ జి.బాబు రావ్,320డి గవర్నర్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా లయన్ లింగమూర్తి అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్ సెక్రటరీ పులబోయిన నాగరాజు,ట్రెజరర్ కొండ్రు నాగేశ్వర,జోన్ చైర్ పర్సన్ ఆకుల సుఖేందర్,డిసి,సిహెచ్ నర్సింలు,పాస్ట్ ప్రెసిడెంట్లు స్వర్గం సిద్ధిరాములు,దాసోజు వీరబ్రహ్మం,సభ్యులు న్యాలపల్లి సతీష్ పాల్గొన్నారు.

# 19న కామారెడ్డిలో ఏచూరి సంస్మరణ సభ




**కామారెడ్డి,ఆగస్టు17(సూర్యరేఖ)** ఈనెల 19 మంగళవారం సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ కామారెడ్డి పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరుగుతుంది.దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరవుతున్నారని,కావున ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని పార్టీ కార్యకర్తలు,పార్టీ శాఖ కార్యదర్శులు,సభ్యులు,పార్టీ శ్రేణులు,రైతులు, కార్మికులు,విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు 6 వెంకట్ రాములు కూడా హాజరవుతున్నారని తెలిపారు.సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే నాయకుడిగా కాకుండా ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు ఒక దిక్సూచి లాగా మార్గదర్శిలాగా పనిచేశాడని అన్నారు దేశం కోసం దేశ ప్రజలు రైతాంగం కార్మికుల కోసం అట్లాగే ప్రపంచ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలని నిర్మించిన వ్యక్తి అని,భారత పార్లమెంటులో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నాడని తెలిపారు.పార్లమెంటు ఉద్దేశించి ఏచూరి చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తుకు యువతరానికి మార్గదర్శిలాగా పనిచేస్తుందని తెలిపారు.ఆయన లేని లోటు తీర్చలేనిదని హేచురుకి నివాళులు అర్పించడం అంటే ఆయన చూయించిన బాటలో ముందుకెళ్లడమేనని తెలిపారు.విద్యార్థి దశలోనే ఢిల్లీలోని చరిత్ర ఆత్మక జేఎన్యు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా గెలిచి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన వ్యక్తిగా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టులకు భయపడకుండా ఇందిరా గాంధీ ఇంటి ముందు ధర్నా నిర్వహించి జేఎన్యూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు. కాబట్టి అంతటి మహనీయుని మనం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని 19న జరిగే కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు కార్మికులు యువజనులు అట్లాగే ఏచూరి అభిమానులు హాజరై విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు వెంకట్ గౌడ్,మోతీరాం నాయక్,కొత్త నరసింహులు అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.


## గంప ప్రసాద్‌కు 'జాతీయ రక్తవీర్ సమ్మాన్' అవార్డు..

**లోక్ సభ స్పీకర్ చే అందుకోనున్న గంప ప్రసాద్..**



**కామారెడ్డి,ఆగస్టు17(సూర్యరేఖ)** కామారెడ్డిజిల్లా రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు,జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, గంప ప్రసాద్,కు ప్రతిష్టాత్మకమైన ఐవిఎఫ్ జాతీయ రక్తవీర్ సమ్మాన్ అవార్డు లభించింది. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్త దాన శిబిరాలను నిర్వహించడం ఆపదలో ఉన్న వారి కోసం సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నందుకుగాను ఈ పురస్కారాన్ని అందుకోవడం జరుగుతుంది.ఈ అవార్డును ఢిల్లీలోనీ అశోక హెూటల్ లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా,కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్,లచే అందుకోవడం జరుగుతుంది.ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన రక్తదాతలకు కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్,ఎమ్మెల్యే



**నిజాంపేట,ఆగస్టు17(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని శ్రీరేణుక మాత ఫంక్షన్ హాల్ లో ఆదివారం "సూర్య"రిపోర్టర్ తాళ్లపల్లి రమేష్ గౌడ్, సోదరుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు భాను ప్రసాద్,ప్రవల్లిక వివాహానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్మోహన్




**కామారెడ్డి,ఆగస్టు17(సూర్యరేఖ)**ఎల్లారెడ్డి శాసనసభ సభ్యులు మదన్మోహన్ రామారెడ్డి మండలం పోసాని గ్రామంలో నూతనగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలను ఎల్లారెడ్డి శాసనసభ సభ్యులు మదన్మోహన్ పరిశీలించారు. ఆయా పనులలో ఉన్నటువంటి ఇబ్బందులను అధికారులకు శాసనసభ సభ్యులు మదన్మోహన్ వెంటనే ఫోన్ చేసి మాట్లాడారు. పెండింగ్లో ఉన్న పనులు పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు సాకలి నరేందర్,మండల అధ్యక్షుడు లక్ష్మాగౌడ్,ఏఎంసి డైరెక్టర్ సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శిలాసాగర్,విడిసి అధ్యక్షులు సాకలి సాయిలు ఎంపీడీవో నాగేశ్వర్, ఏఈ సుచరిత,బండి పోచయ్య జగన్,డీలర్ గంగాధర్,సుద్దాల బాలరాజు గీరెడ్డి కృష్ణారెడ్డి పోసానిపేట గ్రామ పంచాయితీ సెక్రెటరీ నరేష్, మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జియాగూడ సమర్ధ కామధేను గోశాలలో ఈ నెల 24న కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 17 (సూర్యరేఖ)** తెలంగాణ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామాజిక సమరసత అభియాన్ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం భాగ్యనగరం యందలి జియాగూడ ప్రాంతంలోని శ్రీసమర్ధ కామధేను గోశాలలో ఆగస్టు 24న ఆదివారం ఉ.10:30 గంటలకు నిర్వహించడం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల, విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సంధర్భంగా సతీష్ బాడ్ల మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి మార్గదర్శకులు గా తెలంగాణ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు పూజ్యశ్రీ శంకర్ స్వామీజీ శ్రీసమర్థ కామధేను గోశాల నిర్వాహకులు పూజ్యశ్రీ ప్రభుదత్ మహారాజ్ ముఖ్యఅతిధిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ భోజనపల్లి నరసింహమూర్తి,ముఖ్యవక్తగా సామాజిక సమరస త అఖిల భారత ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ కార్యదర్శి మాన్య శ్రీదేవ రావత్ పాల్గొంటారని సతీష్ బాడ్ల తెలిపారు. భాజపా భాజపా అనుబంధ సంఘాల నాయకులు,పరిసర ప్రాంతాల హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతు సనాతన ధర్మంలో కుల జాతి భేదాలకు తావులేద ని అన్నారు. ఆహ్వానితులు సామాజిక సమరసత ప్రాంత సహాప్రముఖ్ కమల్ వీరేష్ సామాజిక సమరసత ప్రాంత ప్రముఖ్ ధనంజయ్ తెలంగాణ విశ్వ హిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి వరాయి తం లక్ష్మీనారాయణ తదితరులు.

## కులం -మతం,మన బలమా..!




**కొల్చారం,ఆగస్టు17(సూర్యరేఖ)** దేశములో కులముంది,మతంతో ముడిపడిఉంది. రాజ్యాంగం ప్రకారం అందరికి ఓటు హక్కులున్నాయి. కులము పేరుతో దూశించడం,మతం పేరుతో ద్వేశించడం తగదు..చట్ట పరమైన శిక్షలుంటాయి, ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకం అహంకారంతో ధనబలంతో అధికారము,ఎవరి అండతొనో శృతిమించి మాట్లాడుదు తదుపరి క్షమించమని వేడుకొనుడు పరిపాటి కులుము బలంగా మతము బంధమై పైకి తెలియకుండా నివురుగప్పిన నిప్పుల ఉంటుంది. ఇంకను దళితులంటే చిన్నచూపు,వెనుకబడిన వారిపై అణిచివేత డబ్బునోళ్లదే రాజ్యం,అధికారం కొందరి అగ్రకుటుంబాలదె పెత్తనం.ప్రశ్నిస్తే దాడులు దౌర్జన్యాలు ఎదిరిస్తే కేసులు,జైళ్లు ప్రభుత్వం కోర్టులు ఆదుకుంటున్న పైసా పలుకుబడి ఎలుబడి కాకూడదు.ఇది మారాలి అభివృద్ధి వైపు చూడాలి వ్యక్తిగత దూషణలు మానాలి,విశ్వాసలను గౌరవించాలి స్వేచ్ఛగా బ్రతకనివ్వాలి పరస్పర గౌరవంతో జీవించాలి,అందరికి సమన్యాయం ఉండాలి ఒకుల మత తారతమ్యాలు మాని భారతీయులమన్న భావన బలంగా కలగాలి..

## జియాగూడ సమర్ధ కామధేను గోశాలలో ఈ నెల 24న కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం..

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు17(సూర్యరేఖ)** తెలంగాణ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామాజిక సమరసత అభియాన్,కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం భాగ్యనగరం యందలి జియాగూడ ప్రాంతంలోని శ్రీసమర్థ కామధేను గోశాలలో ఆగష్టు 24న ఆదివారం ఉ.10:30 గంటలకు నిర్వహించడం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల, విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సంధర్భంగా సతీష్ బాడ్ల మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి మార్గదర్శకులుగా తెలంగాణ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు పూజ్యశ్రీ శంకర్ స్వామీజీ శ్రీసమర్థ కామధేను గోశాల నిర్వాహకులు పూజ్యశ్రీ ప్రభుదత్ మహారాజ్ ముఖ్యఅతిధిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ భోజనపల్లి నరసింహమూర్తి,ముఖ్యవక్తగా సామాజిక సమరసత అఖిల భారత ప్రముఖ్,విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ కార్యదర్శి మాన్య శ్రీదేవ రావత్ పాల్గొంటారని సతీష్ బాడ్ల తెలిపారు. భాజపా భాజపా అనుబంధ సంఘాల నాయకులు,పరిసర ప్రాంతాల హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతు సనాతన ధర్మంలో కుల,జాతి భేదాలకు తావులేదని అన్నారు. ఆహ్వానితులు సామాజిక సమరసత ప్రాంత సహప్రముఖ్ కమల్ వీరేష్ సామాజిక సమరసత ప్రాంత ప్రముఖ్ ధనంజయ్,తెలంగాణ,విశ్వ హిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి వరాయితం లక్ష్మీనారాయణ తదితరులు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు..





**నిజాంపేట,ఆగస్టు 17 (సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల మంజుల బాల్ రెడ్డి,ల కుమార్తె నిఖిత వివాహం రామయంపేటలోని కల్యాణ శుభ వేదికలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు బాజా చంద్రం,అందె కొండల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్వి నియోజక వర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ మహమ్మద్ గౌస్,మాజీ ఎంపీపీ బిజ్జాసంపత్,పప్పుల కిష్టారెడ్డి,మండల అధ్యక్షుడు మావురం రాజు,భాస్కర్ రావు,ఆకుల మహేందర్,మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి రవీందర్, సంగుస్వామి,శ్యామ్ రెడ్డి,నాయిని మహేష్ లక్ష్మణ్, ఎల్లంయాదవ్,గేరిగంటి నర్సింలు,పంపరి లక్ష్మణ్, భాజా తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి నాలుగవ మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేసిన సిపిఐ నాయకులు



**బెల్లంపల్లి,ఆగస్టు17(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం మాల గురజాల గ్రామంలో రాష్ట్ర నాలుగవ మహాసభ వాల్ పోస్టర్ ను బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ విడుదల చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు చేస్తూ 1925 నుండి 2025 వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాటి స్వతంత్రం నుండి నేడు మనం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న గాని పేద ప్రజలు పేదలుగాను ధనవంతులు ధనవంతులుగాను మిగిలిపోయారు.నేడు గ్రామ శాఖ మహాసభలు మండల,జిల్లా మహాసభలు నిర్వహించుకుని నేడు ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో నిర్వహించే నాలుగవ రాష్ట్ర మహాసభలో ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యల పై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకో ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ మేకల రాజేశం,మాల గురుజాల శాఖ కార్యదర్శి గోమాస గంగారం రంగపేట గ్రామశాఖ కార్యదర్శి జూపాక తిరుమలేష్,కలాలి భూమేశ్వర్ మెరుగు పోషం,కోళ్ల తిరుపతి గోమాస దేవయ్య గోమాస అను కృష్ణ,గోమాస అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం






సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ సిఐ భాస్కర్,ఎస్ఐ.చిరంజీవి

**ఉప్పల్,ఆగస్టు17(సూర్యరేఖ)** నేరాల నియంత్రణ,కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని,సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల వినియోగం భారీగా పెరిగిందన్నారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ ఇన్ స్పెక్టర్ భాస్కర్,ఎస్ఐ చిరంజీవి లువిచ్చేశారు.కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి రమణయ్య జాలశ్రీను ప్రతాప్ రెడ్డి బకారం లక్ష్మణ్ లుకాస్ సల్ల ప్రభాకర్ రెడ్డి,దేవి రెడ్డి బాసిరెడ్డి నర్సిరెడ్డి తిరుమల్ రెడ్డి,నారాయణ రావు హరీష్,నంగి శ్రీను నరేష్,భాష యాదగిరి హరి సత్తిరెడ్డి రంగారెడ్డి రామ్ రెడ్డి మాధవరావు జాల వెంకటేశ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# సౌత్ స్వరూప్ నగర్ లో రూ.కోటి 53 లక్షలతో అభివృద్ధి పనులు





అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఆగస్టు17(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులను కాలనీ వాసులు మున్సిపల్ అధికారులతో కలిసి కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు.సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి రూ.కోటి 53లక్షల నిధులను మంజూరు చేయించారు. రూ.96 లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలోని వరదను ఇరిగేషన్ నాలా వైపు పంపేందుకు కాలనీ లోని వరద సమస్య పరిష్కరించేందుకు అతిత్వరలోనే పనులు చేపటనున్నట్లుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి రమణయ్య జాల శ్రీనుప్రతాప్ రెడ్డి బకారం లక్ష్మణ్ లుకాస్ సల్ల ప్రభాకర్ రెడ్డి,దేవి రెడ్డి,బాసి రెడ్డి నర్సిరెడ్డి తిరుమల్ రెడ్డి,నారాయణ రావు హరీష్ నంగిశ్రీను నరేష్ భాష యాదగిరి హరి సత్తి రెడ్డి,రంగారెడ్డి రామ్ రెడ్డి మాధవరావు జాల వెంకటేశ్ మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ లో మొక్కలు నాటిన కుల్సుంపురా పార్కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు17(సూర్యరేఖ)**కార్వాన్ కుల్సుంపురా పార్కు లో స్వచ్ఛమైన గాలి లభించాలనే తలంపుతో కుల్సుంపురా పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంద శ్రీధర్ సాగర్ సహచర వాకర్స్ తో కలిసి పార్క్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీధర్ సాగర్ మాట్లాడుతూ..రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం కోరల నుండి మనషి తనను తాను రక్షించుకొని ఆరోగ్యంగా ఉండాలంటే కొంత లో కొంత మేరకైనా స్వచ్ఛమైన గాలి అవసరమని,అందుకోసమే మానవ ప్రయత్నంగా కుల్సుంపురా పార్కు వాకర్స్ అసోసియేషన్ పక్షాన మొక్కలు నటి పార్క్ సుందరీకరణతో పటు మానవాళిని కాలుష్యం కోరలనుండి కాపాడే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.కుల్సుంపురా పార్కులో ప్లాంటేషన్ డ్రైవ్ లో ప్రభాకర్,శంకర్,రవీంద్ర,నర్సింహ,దామా శ్రీనివాస్ జొన్న కుంటి మధుసూధన్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువనాయకుని జన్మదిన వేడుకలలో పాల్గొన్న కంఠారెడ్డితిరుపతిరెడ్డి..



**నిజాంపేట,ఆగస్టు17(సూర్యరేఖ)** మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పంపరి నగేష్ జన్మదినం సందర్భంగా రామయంపేట అధ్య గ్రాండ్ రెస్టారెంట్ లో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చల్మేటినాగరాజు యూత్ అధ్యక్షులు మావురం రాజు,వినయ్,బనాపురం నర్సరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,రెడ్డిశెట్టి రవీందర్,రాజు,సూర రాములు,లక్ష్మీనర్సింలు,సంగు స్వామి లచ్చపేట రాములుగౌడ్,సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ బ్రిడ్జి వరద ఉధృతిని పరిశీలించిన.. కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం,ఆగస్టు17(సూర్యరేఖ)**ఆదివారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి వరద ప్రవాహాన్ని పరిశీలించారు.సింగూర్ ప్రాజెక్ట్ ద్వారా 50 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరిగిందని ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేసిన పక్షంలో వరద ఉధృతి తాకిడి ఉంటుందని ఆర్అండ్ బి అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...వర్షాలు వరదల వలన రైతులు,సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, నీటిమట్టాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తెప్పోత్సవం ఊరేగింపులో పాల్గొన్న బీజేవైఎం నేతలు.



**నాంపల్లి,ఆగస్టు17 (సూర్యరేఖ)** తెలంగాణ గంగ తెప్పోత్సవం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు భారీ ర్యాలీగా కొనసాగిన గంగ తెప్పోత్సవం శోభా యాత్రలో భారతీయ జనతా పార్టీ అనుబంధ బీజేవైఎం జాతీయ కోశాధికారి,టీం సాయి,బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి ఠాకూర్ యోగిరాజ్ సింగ్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుడ మనీ చంద్రకాంత్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ఓబీసీ మోర్చా జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు17(సూర్యరేఖ)** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీలోని రక్తామైసమ్మ ఆలయం ప్రాంతంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు లంగర్ హౌస్ బస్తీ ముఖ్య సలహాదారులు ఆరెల్ల జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఉట్టి కొట్టి,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి,అన్న ప్రసాద వితరణ గావించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శ్రీకృష్ణుడి కృపాకటాక్షలకు పాత్రులైన ప్రజలు కాలనీ వాసులు సుఖ సంతోషాలతో ఉండలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో భారత యాదవ సంఘం అధ్యక్షులు ఆరెల్ల శ్రీశైలం యాదవ్ కోశాధికారి ఆరెల్ల వెంకటేశ్ యాదవ్,ఆరెల్ల కార్తీక్ యాదవ్,చందు యాదవ్,దిలీప్ యాదవ్,గడ్డం నవీన్,బిక్షపతి యాదవ్,సంతోష్ యాదవ్ అరుణ్ తదితర బస్తీ వాసులు పాల్గొన్నారు

# ఓల్డ్ మల్లాపూర్ ఈస్ట్ విలేజ్ లో బస్తీ బాట





**నెమలి అనిల్ కుమార్ విస్తృత పర్యటన..**

**ఉప్పల్,ఆగస్టు17 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ ఈస్ట్ విలేజ్ లోని గాంధీ బొమ్మ వీధి,ఎస్సి,బీసీ బస్తీలు,ఎన్ఎఫ్ సి కాలనీల లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ విస్తృతంగా పర్యటించడం జరిగింది,బస్తీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారుల తో మాట్లాడడం జరిగింది. పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు అరుంధతి సంఘం అధ్యక్షులు ఎడల గణేష్ నర్సింహా సుదర్శన్ గౌడ్,శ్యామ్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్సి సెల్ అడ్వైజర్ పీజీ.సుదర్శన్ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ కోయలకొండ రాజేష్ కమంపల్లి శివ,మల్లాపూర్ ఎస్టి సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్,అశోక్ గౌడ్ మల్లాపూర్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్,మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్సు శ్రీనివాస్,దాసరి సాయి రఘుగౌడ్ హరి యాసీన్ రవి,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూనిర్వాసితులను ఆదుకుంటాం

**దీక్షలో ఉన్న కాన్ కుర్తి రైతులకు హామీ ఇచ్చిన కుంభం శివకుమార్ రెడ్డి**

**నారాయణపేట,ఆగస్టు17(సూర్యరేఖ)** నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతలలో భాగంగా కానుకుర్తి రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న రైతులు గ్రామంలో రిలే దీక్ష చేస్తున్న రైతులను నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి కలిశారు. భూములుకోల్పోతున్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. ముఖ్యమంత్రితో చర్చించి వారికి నష్టపరిహారం ఎక్కువ ఇప్పిచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములను ఇస్తున్న రైతులకు కేవలం నాలుగు రోజుల వ్యవధిలో నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతుందని, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి అయి సాగునీరు అంది.ఈ ప్రాంతం సస్యశ్యామలం



అవుతుందని అన్నారు.ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలుచేశారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం రూ. 14 లక్షలు కన్న ఎక్కువ వస్తే అంత వారికి అందజేస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీసంతోషిమాత సాయిబాబా ఆలయంలో ఘనంగా ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం

**ఉప్పల్,ఆగస్టు17 (సూర్యరేఖ)** హబ్సిగూడ రవీంద్రనగర్ కాలనీలో నెలకొన్న శ్రీసంతోషిమాత శ్రీసాయిబాబా ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసంతోషిమాత ఆలయంలో ధ్వజస్థంభం ప్రతిష్టాపించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆలయ చైర్మన్ యంఎల్ కాంతారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీసంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ యంఎల్ కాంతారెడ్డి,అడ్వైజర్ వర్రె వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ డాక్టర్ రాజుకుమార్, ప్రధాన కార్యదర్శి జి. సునీల్ కుమార్,సంయుక్త కార్యదర్శి కే.ప్రభాకర్ రెడ్డి, ట్రెజరర్ ఆర్ జగన్మోహన్ రెడ్డి,కమిటీ సభ్యులు సంజీవరెడ్డి ప్రొఫెసర్ సత్యనారాయణ స్థానిక నాయకులు



గాదె శ్రీనివాస్,యాదవ్ రెడ్డి,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయం ప్రెస్ మీట్ లో పాల్గొన్న వేముల చిన్న,సంపత్ రావు




**ఉప్పల్,ఆగస్టు17(సూర్యరేఖ)** తెలంగాణ జాగృతి లీగల్ సెల్,బీసీ సెల్, ఎస్సీ సెల్ సంయుక్తంగా ఆదివారం తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. తెలంగాణ జాగృతి రోస్టర్ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై తమ వ్యతిరేకత వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రవాణా వాహనాలపై సర్వీస్ ఛార్జీలను రిజిస్ట్రేషన్ ఛార్జీల రూపంలో అసమంజసమైన పెంపు,సెకండ్ హ్యాండ్ వాహనాల రిజిస్ట్రేషన్ ఛార్జీలు,ఇతర రకాల పన్నులు సామాన్యులపై అధిక భారాన్ని మోపుతున్నయని వారు ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్ యాదవ్, తెలంగాణ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తారి మారయ్య,తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు వేముల చిన్న,సంపత్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్. సేవా భారత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..




**నారాయణపేట,ఆగస్టు17(సూర్యరేఖ)** నారాయణపేటజిల్లా,మరికల్ మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)100 సంవత్సరాల,శుభ సందర్భాన్ని పురస్కరించుకుని,ఆదివారం మరికల్ మండల కేంద్రంలో 100 మంది స్వయం సేవకులతో రక్తదాన శిబిరాన్నిఏర్పాటు చేయడం జరిగింది.ఈసందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్,సేవా భారత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా,కిషన్ శాస్త్రీ,ప్రాంతసేవా భారతి అధికారి మాట్లాడుతూ...సంఘం100 సంవత్సరాలు గా అనేక సేవా కార్య క్రమాలు నిర్వహించడం జరు గుతున్న సంఘ శతాబ్ది సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతిగ్రామంలో నిర్వహించాలని,ప్రతి స్వయం సేవక్ సంఘ శతాబ్దిలో విస్తృతంగా పని చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి రవికుమార్,ఖండ ప్రభారి మ్యాకం ధనంజయ,ఖండ సేవాప్రముఖ్ గుంతపాటి కొండయ్య లక్ష్మికాంత్ రెడ్డి, బాబురావు,సచిన్,ప్రదీప్,అఖిల పక్షనాయకులు, యువక మండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ సారు కొల్చారం మండలాన్ని పరిశీలించండి..

**కొల్చారం,ఆగస్టు17 (సూర్యరేఖ)** గత మూడు రోజుల నుంచి మెదక్ జిల్లా కొల్చారం మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు పాత ఇండ్లలో ఉంటున్న ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నామని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులకు భారీ వర్షాల వల్ల నష్టపోతున్న గ్రామాలకు సందర్శించాలని పదేపదే చెబుతున్న ఏ ఒక్క గ్రామంలో కూడా కొల్చారం మండల అధికారులు పరిశీలించిన పాపాన పోలేదని,వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తే పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.కదా, లేకుంటే కారోబార్ చూసు కుంటారు అని తప్పుడు సమాచారం ఇస్తున్నారని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొల్చారం మండలం అధికారులు స్పందించి మండలంలోని అన్ని గ్రామాలను సందర్శించి భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజల ఆదుకోవాలని,ఎక్కడైతే మురికి నీరు ఉందో అక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని,దోమల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు.వర్షాకాలం వచ్చి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు దోమల మందు పిచికారి చేయక పోవడం ఎంతవరకు సమంజసం ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కొల్చారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలను సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.



# ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం తొలి సంయుక్త కౌన్సిలింగ్

**మొదటి సారిగా బీఎస్సీ (అగ్రికల్చర్),బీటెక్(ఫుడ్ టెక్నాలజీ)కోర్సులలో రైతు కూలీల పిల్లలకి ప్రత్యేక కోటా..**
**రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్**

**రాజేంద్రనగర్,ఆగస్టు17(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు శ్రీపీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయాల పరిధిలోని వివిధ వ్యవసాయ, అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు మొదటి దశ సంయుక్త కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ తెలియజేశారు. ఈ కౌన్సిలింగ్ ను రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో19వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ ప్రతి రోజూ ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకి అనుగుణంగా వ్యవసాయ కూలీల పిల్లలకి తొలిసారిగా బీఎస్సీ (అగ్రికల్చర్) బీటెక్(ఫుడ్ టెక్నాలజీ)సీట్లలో ప్రత్యేక కోటా అమలు చేయనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.బీఎస్సీ (అగ్రికల్చర్ )లో 15 శాతం సీట్లు,బీఎస్సీ(ఫుడ్ టెక్నాలజీ)కోర్సులో 15 శాతం సీట్లని వ్యవసాయ కూలీల పిల్లలకి కేటాయించినట్లు వివరించారు. విద్యార్థులు తమ 4వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యాభ్యాసంలో కనీసం నాలుగేళ్లు ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,గురుకులాలు, ప్రభుత్వ సంస్థల్లో చదివిన విద్యార్థులు ఈ ప్రత్యేక కోటాకి అర్హులని తెలిపారు.అదేవిధంగా విద్యార్థి పేరు పైనకానీ,తమ తల్లితండ్రుల పేరు పైన కానీ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న వారే ఈ కోటాకి అర్హులు అని, విద్యార్థులకి కానీ లేదా అతని తల్లితండ్రులు,తాత ఎటువంటి వ్యవసాయ భూమి కలిగి ఉండరాదనీ స్పష్టం చేశారు.లేదంటే విద్యార్థుల పేరు పైన గానీ,వారి తల్లి తండ్రుల పేరు పైన కానీ ఎకరం లోపు భూమి కలిగి,విద్యార్థులు తమ 4వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యాభ్యాసంలో కనీసం నాలుగేళ్ళు ప్రభుత్వపాఠశాలలు,కళాశాలలు,గురుకులాలు,ప్రభుత్వ సంస్థలలో చదివిన వారు కూడా ఈసీట్లకి అర్హులని తెలిపారు.పై అర్హతలకి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలుతో కౌన్సిలింగ్ కి హాజరు కావాలని రిజిస్ట్రార్ సూచించారు.బీఎస్సీ (అగ్రికల్చర్) బీటెక్(ఫుడ్ టెక్నాలజీ)కోర్సులకి మొదటి సెమిస్టరుకి 49,560 రూపాయల ఫీజు ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలు విశ్వ విద్యాలయం వెబ్ సైట్ చూడవచ్చని రిజిస్ట్రార్ జి.ఇ.సి. హెచ్.విద్యా సాగర్ పేర్కొన్నారు.



# విద్యార్థులు మొబైల్ ఫోన్,లను విడిచి,ఆటల మైదానం వైపురావాలి


**భవసార క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైత్రానే..**

**నారాయణపేట,ఆగస్టు17(సూర్యరేఖ)** పాఠశాల కళాశాలల విద్యార్థిని,విద్యార్థులు మొబైల్ ఫోన్లను విడిచి ఆటల మైదానం వైపు రావాలని భవసార క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైత్రానే అన్నారు.సరాఫ్ బజార్ వీధిలోని దత్తాత్రేయ మందిరంలో భవసార క్షత్రియసమాజ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యా సదస్సుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి సమాజంలో చదువుకునే వారు పుస్తకాలను పక్కన పెట్టి మొబైల్ ఫోన్,లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని,దీనిని పక్కన పెట్టి విద్యార్థిని విద్యార్థులు ఆట,పాటలలో సైతం రాణించాలని ఆయన పిలుపునిచ్చారు.నేటి సమాజంలో చదువుకునే విద్యార్థులతో పోటీపడి చదువు కుంటే ఉన్నతశిఖరాలకు చేరుకుంటారని ఆయన సూచించారు.చదువులతల్లి సరస్వతి దేవిని పూజిస్తే చదువుల తల్లితో పాటు లక్ష్మీదేవి ఆశీర్వాదం ఇస్తుందని అప్పుడే చదువుతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు.అంతే కాక ప్రపంచంలోనే హిందూ సంప్రదాయం చాలా గొప్పదని హిందూ సంప్రదాయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. చదువుతో పాటు నేటి సమాజంలో జరుగుతున్నమంచి చెడు అంశాలపై ఆయన విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్య క్షులు లోకండే శ్రీధర్, కిషోర్ తాండ్లే,వసంత్ కుమార్,బాసూద్కర్ నారాయణపేట భవసార క్షత్రియసమాజ్ అధ్యక్షులు తెల్కర్ విజయ్ కుమార్,సెక్రెటరీ రమేష్ నింకార్ శ్రీనివాస్ క్షీరసాగర్,పతంగే లక్ష్మణ్,గణతే సురే ష్,గణతే అంబదాస్ చెన్నప్ప గణతే భరత్ కుమార్,పతంగే ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



# పక్కా సమాచారంతో గంజాయి పట్టివేత..





**ఉట్కూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్**

**నారాయణపేట,ఆగస్టు17 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ఉట్కూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో కోరేబాన్ సంజీవ్ తండ్రి లక్ష్మప్ప వయస్సు 23 సం.లు,డెలివరీ బాయ్,కర్ణాటక రాష్ట్రం,గుర్మిట్కల్ కు చెందిన వ్యక్తి పులిమామిడి గ్రామానికి చెందిన చెట్టు కింది అరవింద్ కుమార్ తండ్రి హనుమంతు,వయస్సు 22 సం.లు అనే వ్యక్తికి ఉట్కూరు శివారులోని అయ్యప్ప స్వామి టెంపుల్ వెనక భాగంలో గల వెంచర్ లో గంజాయి అమ్ముతుండగా పక్క సమాచారంతో ఉట్కూర్ పోలీసులు దాడులు నిర్వహించి,ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి125 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగు తుందని ఎస్సైరమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువతగం జాయి,డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అలాంటి వ్యసనాల బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని గంజాయి,డ్రగ్స్ ఎవరైన అమ్మిన సేవించిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్.ఐ. తెలిపారు. యువత చెడు మార్గాల బారిన పడకుండ బాగా చదువుకొని,ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని ఎస్ఐ కోరారు.

## బీసీల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారు..


**రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్**




**రాజేంద్రనగర్,ఆగస్టు17(సూర్యరేఖ)** బీసీల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెనుకబడిన కులాల పట్లసానుభూతి ఉందన్నారు.ముస్లిం మతంలో కూడా కింది స్థాయి కులాల బిసిల పట్లే కాదు,అన్ని బిసి కులాల పట్ల ప్రత్యేక ఆలోచనలు,విధానాలు ఉన్నాయని వివరించారు.బిసి ముస్లిం14 కింది స్థాయి కులాల రిజర్వేషన్ పై సదస్సును హన్మకొండ ములుగు ముస్లిం కమ్యూనిటి హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాజహమ్మద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వెనుక బడిన కులాల వారు సంఘటిత శక్తిగా ఐక్యంగా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని అన్నారు.ఈ సమావేశంలో వివిధ బిసి సంఘాల నాయకులు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రణవభక్త సమాజం నూతన భవన నిర్మాణం ప్రారంభం..

**పాల్గొన్న నిర్మాత,ధాత కోలన్ జైపాల్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు17(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ (హైందవనగర్) ప్రణవభక్త సమాజం నూతన భవన నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందని భవననిర్మాత,ధాత కోలన్ జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి దంపతులతో పాటు ప్రణవభక్త సమాజం బాధ్యులు మోంద్ర నరసింహ హాజరయ్యారు.ఈ సందర్భంగా కొలన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ప్రణవ భక్త సమాజం మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుస్తకాల అశోక్ హరినాథ్,ప్రధాన సలహాదారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు నారగూడెం మల్లారెడ్డి,కొమురయ్య,కోలన్ సుభాష్ రెడ్డి,మేడం రామేశ్వర రావు,పెంటా రెడ్డి నల్లింగ్ రమేష్,సాబాద విజయ్ జయానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీ కంట్రోల్ రూమ్ నంబర్ ఏర్పాటుచేసిన మున్సిపల్ కమిషనర్ రమేష్



**బెల్లంపల్లి,ఆగస్టు17(సూర్యరేఖ)** జిల్లాలో భారీ వర్షాల దృశ్య బెల్లంపల్లి మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ 7901236668 7989895804 ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తెలిపారు.తక్షణ సహాయం,పునరావాస కేంద్రాల సమాచారం,ఇతర వివరాల కొరకు సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలో వరద,ఇతర ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ అందించాలని సూచించారు.ఇతర ఎలాంటి సమస్యలు ఉన్న నా తమ దృష్టికి తీసుకురావాలని,ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఎస్.వి.నగర్ డ్రైనేజీ అవుట్ లెట్ నూతన పైప్ లైన్ ఏర్పాటుకై వినతి





పరమేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన కప్పర సాయికిరణ్ గౌడ్

**ఉప్పల్,ఆగస్టు17 (సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని ఎస్ వి.నగర్ లో అవుట్ లెట్ డ్రైనేజ్ పొంగి పోర్లడంతో నూతన డ్రైనేజ్ లైన్ కొరకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ వినతి పత్రం అందజేశారు. స్థానిక వాటర్ బోర్డు శ్రీరాజ్,కి సమస్యను వివరించారు. త్వరలోనే నూతన పైప్ లైన్ ప్రతిపాదనలు రూపొందించి పనులు చేపడుతామని ఏఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోయగూర బాలరాజ్ పర్వతాలు కాలనీ వాసులు భాస్కర్, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే





**కొల్చారం,ఆగస్టు17(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టును నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక నాయకులతో మాట్లాడుతూ. గత నాలుగు రోజుల నుంచి భారీ వర్షాల వల్ల సింగూర్ డ్యాం నుండి భారీ నీరు రావడంతో చిన్న ఘనాపూర్ గ్రామానికి చెందిన వరి పంటలు నష్టపోయిన రైతుల గురించి మాజీ డిసిసి చైర్మన్ నరేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు ఉన్నందున కొల్చారం మండలంలో వివిధ గ్రామాలలో ఇండ్లు కూలిపోయిన వారి వివరాలను అడిగి తెలుసుకోవాలని కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలిపారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరిశంకర్ గుప్తా,మాజీ డిసిసి చైర్మన్ ఎస్.నరేందర్ రెడ్డి,కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకుల పల్లి సంతోష్ రావు, సీనియర్ నాయకులు సంతోష్ కుమార్,చిట్యాల యాదయ్య కొమ్ముల యాదగౌడ్,శ్రీనివాస్ రెడ్డి, ఏడుపాయల డైరెక్టర్ భాగారెడ్డి లక్ష్మీనారాయణగౌడ్, వినోద్ నాయక్ మహేష్ సిద్ధ రాములు,కరెంటు రాజా గౌడ్,సోమ నర్సింలు పులబోయిన మల్లేశం వీరారెడ్డి,విట్టడి విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ భవన్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**నాంపల్లి,ఆగస్టు17 (సూర్యరేఖ)** కార్వాన్ తాళ్ళగడ్డ విశ్వేశ్వర్ నగర్ ప్రాంతంలో గల శ్రీకృష్ణ భవన్ లో కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షులు బోడి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి అన్న యాదవ్,సందేశ్ యాదవ్ సంఘం ప్రతినిధుల బృందం ఆద్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురష్కరించుకుని శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రంలో భాగంగా జెండా ఆవిష్కరణ గావించి,శ్రీ జయవ్రత్ ఆర్యచే హవన కార్యక్రమము,పురోహితులు శ్రీ అవధూత శర్మచే గోపూజ,శ్రీ కృష్ణ డోలరోహణము నిర్వహించారు. ప్రముఖుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అతిథులను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు బి.ప్రేమ్ కుమార్ యాదవ్ జి.మురహరి యాదవ్ పి.క్రిష్ణ యాదవ్,ఎ.రాజ్ గోపాల్ యాదవ్ బి.బాబయ్య యాదవ్ ఉపాధ్యక్షులు బిక్షపతి యాదవ్ పి.వెంకటేశ్వర్ యాదవ్,పి.క్రిష్ణ యాదవ్ బి.సుధాకర్ యాదవ్,కార్యదర్శులు కె.ఉమాశంకర్ యాదవ్,జి.హరినాథ్ యాదవ్,వేణుగోపాల్ యాదవ్ జి.శ్రీనివాస్ యాదవ్,జి.మురళి యాదవ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు జి.లక్ష్మికాంత్ యాదవ్, కోశాధికారి గోధ మధుసుధన్ యాదవ్,అకుల రఘువీర్ యాదవ్,సంస్కృతిక కార్యిదర్శులు పి. బల్రమ్ యాదవ్,బి.సతీష్ యాదవ్,యస్.రాజేష్ యాదవ్, సంయుక్త కార్యదర్శిలు జి.దుర్గేష్ యాదవ్ బి.అరవింద్ యాదవ్,యస్.శంకర్ యాదవ్,జి.కిషోర్ యాదవ్,జి.సంతోష్ యాదవ్ లీగల్ సెల్ యస్.భాస్కర్ యాదవ్ జి.వెంకటేష్ యాదవ్,మీడియా సెల్ బొడి ప్రవీణ్ యాదవ్ జి.అరవింద్ యాదవ్,క్రీడావిభాగము జి.హనుమంతు యాదవ్ తదితర సంఘం ప్రతినిథులు కులస్తులు పాల్గోన్నారు.

## ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం


**మందమర్రి,ఆగస్టు17(సూర్యరేఖ)** వివిధ సామాజిక రంగాలలో కృషి చేస్తున్న వారికి అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ జిల్లా కన్వీనర్ మట్టె రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని ఈ ప్రతిభ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్నేషనల్ ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. విశ్వమాత మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ప్రతిభ పురస్కారాలతో పాటు తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ ప్రతిభ పురస్కారం,స్వాతంత్ర్య ఉత్తమ ప్రతిభ పురస్కారం,స్వాతంత్ర్య సమర యోధుడు కొమురం భీమ్ ఉత్తమ ప్రతిభ పురస్కారం,చాకలి ఐలమ్మ ఉత్తమ ప్రతిభ పురస్కారం తదితర మహనీయుల పేరిట పురస్కారాలతో సత్కరించి,వారు చేసిన సేవలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సామాజిక సేవా,పర్యావరణ సంరక్షణ,చెట్ల పెంపకం,కాలుష్య నివారణ ఆధ్యాత్మికం,జానపద,శాస్త్రీయకళలు,సాహిత్యం,సంగీతం,గానం,నాట్యం,చిత్రకళ,ఫోటోగ్రఫీ,విద్య,వైద్యం,వృత్తి కళ,సినిమా రంగం షార్ట్ ఫిలిం యూట్యూబర్స్,నాటక తదితర రంగాలకు చెందిన వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీలోగా తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఈ నెల 28వ తారీఖున మధ్యాహ్నం 12 గంటల నుండి నిర్వహించే కార్యక్రమంలో అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని డాక్టర్ సరోజనమ్మ, రవీందర్ తెలిపారు. ఇతర వివరాలకు చరవాణి 6302 908528,9347569095 నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

## కాంట్రాక్టర్ వీరభద్రరావుకు ఘనంగా నివాళులు



**మందమర్రి,ఆగస్టు17(సూర్యరేఖ)** సింగరేణి కాంట్రాక్టర్ దివంగత కోనేరు వీరభద్ర రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు,సన్నిహితులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కోనేరు ట్రాన్స్ పోర్ట్ పేరుతో సుపరిచితుడైన కాంట్రాక్టర్ వీరభద్రరావు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా,ఆదివారం విజయవాడలో ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ప్రాంతానికి చెందిన పలువురు హాజరై వీరభద్రరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..వీరభద్రరావుతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరభద్ర రావుకు సింగరేణి తో విడదీయరాని బంధం కలదని తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు. వీరభద్ర రావు సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ గా మందమర్రి పట్టణంతో పాటు సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు గడించారని తెలిపారు. గతంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ అంటే సింగరేణి వ్యాప్తంగా వీరభద్ర రావు ట్రాన్స్ పోర్ట్ కు మంచి పేరు కలదన్నారు. పట్టణంలోని ఎంతో మందికి తన ట్రాన్స్ పోర్ట్ లో ఉద్యోగాలు కల్పించడంతో పాటు తన లాగే కోల్ ట్రాన్స్ పోర్ట్ లో రాణించాలనే అనుకునే ఔత్సాహికులకు అవకాశాలు కల్పించడంతో పాటు వారికి వెన్నుదన్నుగా నిలిచి,సహాయ సహకారాలు అందించారని,అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు కుటుంబ సభ్యులు ఆయన సతీమణి వెంకటరమణమ్మ కుమారుడు కోనేరు ప్రసాద్ బాబు మనవళ్లు డాక్టర్ ఫణికుమార్ కృష్ణకాంత్ వికాస్ కుటుంబ సభ్యులు ఆయన శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త రేవంత్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాములు



**శంకర్పల్లి,ఆగస్టు17(సూర్య రేఖ)** శంకర్పల్లి మండల పరిధి మోకిలా గ్రామ నివాసి రంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెసు నాయకుడు రాములు,ప్రముఖ పారిశ్రామికవేత్త టికె రేవంత్ నాయుడుని పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ..చిన్న వయసులో ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదగడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని,మా అందరి ఆశీస్సులు అతనికి ఎల్లవేళలా ఉంటాయని తెలిపాడు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్,శ్రీనివాస్,వెంకటేష్,జగన్,రవీందర్ రెడ్డి శంకర్, సుధాకర్ గోవింద్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆ శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి







రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు17(సూర్యరేఖ)**ఆ శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ లో దైవంశ సంభుతులు,మధ్యప్రదేశ్ వాస్తవ్యులు,గురు శ్రీశ్రీ పండిత్ ప్రదీప్ మిశ్రాచే నిర్వహించిన శివ పార్వతుల స్వామి ప్రవచనాలు స్వామివారి ప్రత్యేక హారతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. కన్నుల పండుగగా ఇంత జన సంగ్రాహంతో మంచి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.పండిత్ మిశ్రాజీ ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగిందని సంతోషంగా ఉందన్నారు. పురాణాన్ని వివరిస్తూ జీవితాన్ని మెరుగుపరచడానికి ఉపాయాలు చెప్పడానికి ప్రసిద్ధి చెందిన శివపురాణం వివరించడం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. చిన్న చిన్న జీవిత సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నా జీవిత సమస్యలు పరిష్కరించడానికి ఉపయోగపడుతూ శివ పార్వతుల మార్గనిర్దేశంలో వారు చూపించిన భక్తి మార్గంలో భక్తి శ్రద్ధలతో జీవనం కొనసాగించాలని ఆయన ప్రవచనాలు వినడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.స్వామి చల్లని ఆశీస్సులు దీవెనలతో దేశం శాంతి సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఐసీఏఆర్-నార్మ్ లో 20వ పార్థీనియం అవేర్ నెస్ వీక్




**రాజేంద్రనగర్,ఆగస్టు17(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ లలో 20వ పార్థీనియం అవేర్ నెస్ వీక్ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఐసీఏఆర్-డైరెక్టరేట్ ఆఫ్ వీక్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ జేఎస్ మిశ్రా నుంచి వచ్చిన అప్పీల్,లేఖ ప్రకారం ఈకార్యక్రమాన్ని చేపట్టారు.అందులో భాగంగా ఐసీఏఆర్-నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ దర్శకత్వం వహించిన మొదటి రోజున క్యాంపస్‌లో బ్యానర్లు,డీడబ్ల్యూఆర్ సరఫరా చేసిన కరపత్రాలను ప్రదర్శించారు. పార్థీనియం హిస్టెరోఫోరస్‌ను తొలగించడంలో వ్యవసాయ సిబ్బందిలోని అన్ని అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.పార్థీనియం హిస్టెరోఫోరస్‌ను తొలగించడంలో ఆర్ఎస్ఎం డివిజన్ హెడ్ డాక్టర్ వీ.రామసుబ్రహ్మణియన్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ వివేక్ పుర్వార్,సీటీఓ డాక్టర్ పి.విజయేందర్ రెడ్డి,ఎం.శేఖర్ రెడ్డి,లు మొదటి రోజు కార్యకలాపాల్లో పాల్గొన్నారు.పార్థీనియం హిస్టెరోఫోరస్‌ను తొలగించడంలో దాదాపు 75 మంది సభ్యులు పాల్గొన్నారు.పార్థీనియం హిస్టెరోఫోరస్ వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు,ఈ కలుపును ఎలా నిర్మూలించాలో సీటీఓ డాక్టర్ లక్ష్మణ్,ఎం.అహిరే సభ్యులందరికీ వివరించారు. హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-నార్మ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం కార్యకలాపాలను డాక్టర్ లక్ష్మణ్,ఎం.అహిరే చేపట్టారు.

# ఆలయంలో దొంగతనం జరిగిన 24 గంటల్లోనే నిందితుల అరెస్ట్




**రామకృష్ణాపూర్,ఆగస్ట్17(సూర్యరేఖ)** గాంధారి మైసమ్మ ఆలయంలో దొంగతనం జరిగిన 24 గంటల్లోనే కేసును చేధించారు.రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కల గుట్ట జాతీయ రహదారిని ఆనుకోని ఉన్న గాంధారి మైసమ్మ ఆలయంలో చోరికి పాల్పడిన నిందితులను పట్టణ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు.ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం 16 వ తారీఖున కూడా ఆలయంలో సాయంత్రం పూజలు ముగించిన అనంతరం పూజారి ఆలయానికి తాళం వేసి ఇంటికి వెళ్ళి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు వచ్చి చూసే సరికి ఆలయం లోని తలుపులు పగలు గొట్టి హుండి ధ్వంసం చేసి ఉందని తెలిపారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి గాలింపు చేయగా పట్టణంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులలో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి తామే పాల్పడి హుండీలో ఉన్న రూ.4 వేలను అపహరించినంట్లు తెలిపారన్నారు.ముగ్గురు వ్యక్తులు పోలీసుల అదుపులో ఉన్నారని,తప్పించుకున్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. దొంగతనం జరిగిన 24 గంటల్లోనే కేసుని చేధించడంలో సహకరించిన హెడ్ కానిస్టేబుళ్లు జంగు రాము రాజేశ్వరరావు మహమ్మద్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు సురేష్,సంజీవ్ లను సిఐ శశిధర్ రెడ్డి అభినందించారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన శంకర్‌పల్లి మండల బిజెపి మహిళ అధ్యక్షురాలు లీలావతి భయానంద్



**శంకర్‌పల్లి,ఆగస్టు17(సూర్య రేఖ)** రంగారెడ్డి జిల్లా బిజెపి మండల అధ్యక్షుల ప్రశిక్షణా శిబిరం శంషాబాద్ లో జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ శిక్షణ శిబిరానికి శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్ హాజరయ్యారు.అనంతరం శిబిరానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని లీలావతి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ..మండలంలోని పలు గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించినట్టు తెలియజేశారు.కేంద్ర మంత్రిని కలిసిన వారిలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి,జిల్లా దిశ కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా,మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ హత్యను అడ్డుకున్న క్యూఆర్టీ పోలీసులు..

- క్యూఆర్టీ సిబ్బందిని అభినంధించిన జిల్లా ఎస్పి డివి.శ్రీనివాస రావు



**కొల్చారం,ఆగస్టు17(సూర్య రేఖ)** మెదక్ జిల్లా ఏడుపాయల సమీపంలో క్యూఆర్టీ పార్టీ ఏడుపాయలో మంజీరా నది ఉధ్రుతంగా పారుతున్న సందర్భంగా బందోబస్తు డ్యూటీలో ఉన్న క్యూఆర్టీ మొదటి పార్టీ సెకండ్ బ్రిడ్జి వద్ద కురువ గడ్డ వద్ద మెదక్ జిల్లా కొల్చారం మండలం మణికంఠ గ్రామానికి చెందిన వెంకటేష్ (45) కుటుంబ కలహాలతో జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్యకు ప్రయత్నించాడు.బ్రిడ్జిపై నుండి మంజీరా నదిలో దూకే సమయంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న క్యూఆర్టీ మొదటి పార్టీ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అతని ప్రాణాలు కాపాడడం జరిగింది ఈ మేరకు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## సింగరేణి కార్మికుల ఆరోగ్య సౌకర్యార్థం ప్రత్యేక మెడికల్ క్యాంప్

మందమర్రి ఏరియా జిఎం దేవేందర్





**రామకృష్ణాపూర్,ఆగస్టు17(సూర్యరేఖ)** సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల ఆరోగ్యం పట్ల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని,అందుకే ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ అన్నారు.రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివైసీఎంవో ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కార్మికులకు సింగరేణి ఆసుపత్రిలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ..ఉత్పత్తి ఉత్పాదకతకు ప్రాధాన్యత కల్పిస్తూనే సింగరేణిని అగ్రగామిగా నిలుపుతున్న కార్మిక,వారి కుటుంబాలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటం కొరకే ఈ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి కార్డియాలజిస్ట్,న్యూరాలజిస్ట్,యూరాలజిస్ట్,గాస్ట్రో వైద్య నిపుణులను ప్రత్యేకంగా రప్పించి కార్మికులకు వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. పరీక్షల్లో సమస్యలు ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ,ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వడియారం తిరుమల బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కళ్యాణోత్సవం





**చేగుంట,ఆగస్టు17(సూర్యరేఖ)** చేగుంట మండలం వడియారం గ్రామంలో శ్రావణ మాస చివరి ఆదివారం సందర్భంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కళ్యాణం శివ నూరు వెంకటేశ్వర శర్మ పంతులు తిరుమల బ్రదర్స్ అయిన తిరుమల చారి,విష్ణు చారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో అమ్మవారి కళ్యాణం నిర్వహించడం జరిగింది. పంతులు వెంకటేశ్వర శర్మమాట్లాడుతూ. తిరుమల కుటుంబ సభ్యులు ఆ తల్లి దయతో మంచిగా ఉండాలన్నారు.వారు అమ్మవారికి రూ. రెండు లక్షల విలువగల ఆభరణాలు చేయించారు. పూజలో అమ్మవారికి అలంకరించి పూజలో పాల్గొన్నారు. అమ్మవారి దయతో పాడిపంట సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల బ్రదర్స్ తిరుమల చారి శైలజ,విష్ణుచారి నీరజ వారి కుటుంబ సభ్యులు గీతా కార్మికుడు అంకన్న గారి వెంకట గౌడ్,తీగల భూమా గౌడ్ వడ్డేపల్లి స్వామి,డాక్టర్ స్వామి, దప్పు కాశి,దప్పు రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మేరు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**బెల్లంపల్లి,ఆగస్టు17(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణం మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కీర్తి రాము ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ..మేరు సంఘ నూతన భవనానికి కృషి చేస్తామని,దర్జీలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.దర్జీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తమ వంతుగా ప్రయత్నిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రమాదంలో ఒక్కరినే బాధ్యుణ్ణి చేయడం సరికాదు

ఏఐటీయూసీ నాయకులు




**మందమర్రి,ఆగస్టు17(సూర్యరేఖ)** కేకే 5 గనిలో జరిగిన ప్రమాదంలో ఒక్కరినే బాధ్యుణ్ణి చేయడం సరికాదని,పూర్తి విచారణ జరిపి పై అధికారులను సైతం బాధ్యులను చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు.పట్టణంలోని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ..కేకే5 గనిలో ఈ నెల ఒకటవ తేదీన రెండోవ షిఫ్ట్ లో ప్రమాదం జరిగి రాసపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందడం జరిగిందని,ఆ ప్రమాదానికి బాధ్యులుగా ఒక్క మైనింగ్ సర్దార్ నే దోషిగా చేయడం సరికాదని అన్నారు.ఎంక్వైరీ పేరుతో అతనిని విధుల్లోకి తీసుకోకుండా మానసికంగా బాధపెడుతున్నారని,అతనికి ఏమైనా జరిగితే యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని స్పష్టం చేశారు.ఈ ప్రమాదానికి ఒక్క మైనింగ్ సర్దార్ నే కాకుండా పూర్తి స్థాయిలో విచారణ జరిపి అతనిపైన ఉన్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం,పి బాణయ్య,మైనింగ్ స్టాఫ్ నాయకులు గోపతి సత్యనారాయణ,విక్రమ్ సింగ్,కాసం సమ్మయ్య,రామ్ చరణ్,మంద రాజీరు,శివ,శ్రీకాంత్,కొండయ్య,ఓ శ్రీకాంత్ భూక్యా రాజేందర్,భూక్యా తిరుపతి,కే ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసిన టాసా ప్రతినిధులు



**రాజేంద్రనగర్,ఆగస్టు17(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసా) ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి కేంద్ర వాటాగా రావలసిన 6వ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ బకాయిలను త్వరగా విడుదల చేసేందుకు చొరవ తీసుకోవాలని విన్నవించడం జరిగింది.కేంద్ర ఆర్థికశాఖ నుండి ప్రొఫెసర్ జయశంకర తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రాయితీలు 50శాతం బకాయిలు రూ.17.13 కోట్లు విడుదల చేయాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లాలని,అదేవిదంగా కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి త్వరగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2016వ సంవత్సరంలో అమలులోకి వచ్చిన 6వ యూనివర్సలు కలీషర్ ఉత్యర్యులు 2019వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంలో అమలు చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం 2016 నుండి 2019 వరకు తన వాటా విడుదల చెడినై మిగతా 50 శాతం బకాయిలు కేంద్రం నుంచి విడుదల కాకపోవడంతో అధ్యాపకులు శాస్త్రవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి దేశంలో 40కిపైగా వ్యవసాయ విశవిద్యాలయాలకు తక్షవాటాను విడుదల వీడిన కేంద్ర ఆర్థిక శాఖ,భారత వ్యవసాయ పరిశోదన మండలిల సమన్వయ లోపంతో ఈ సమస్య పెండింగ్ ఉందని తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విన్నవించడం జరిగింది.ఈఈ సమని పంపారమయితే పదవీవిరమణ పొందిన ప్రొఫెసర్లు,శాస్త్రవేత్తలకు ప్రయోషం చేటరుతుందని కేంద్ర మంత్రికి వివరించడం జరగింది.అందుకు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సానికూలంగా స్పందించి కేంద్ర ఆర్థిక, వ్యవసాయ వ్యవసాయ మంత్రులతో మాట్లాడి ఈ సమస్య సానుకూల పరిష్కారం చూపిస్తానని వాగ్దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసో) అధ్యక్షులు డాక్టర్ కే. పవన్ చంద్రారెడ్డి ఉపాధ్యక్షులు డా?వై.కమలాకర్, జనరల్ సెక్రటరీ డా? సల్లా సౌజన్య,కోశాధికారి ప్రశాంతీ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పి.రమేష్,లు పాల్గొన్నారు.

# సొతుకు రత్నజానకి రచించిన సృష్టిసాక్ష్యాలు కవితా సంపుటి ఆవిష్కరణ







**మందమర్రి,ఆగస్టు17(సూర్యరేఖ)**లయన్ సొతుకు రత్నజానకి రచించిన మూడోవ సంపుటి సృష్టిసాక్ష్యాలు చిత్రకవితా సంపుటిని,సినీ,టీవీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ సొతుకు సుదర్శన్ రావు సొంత ఖర్చులతో అత్యంత భారీగా కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మొదటి సంపుటి 2023లో "మాకూ ఉన్నాయి రెక్కలు" వచనకవిత్వాన్ని మంచిర్యాలలో రచయిత కాల మిస్ట్ అన్నవరం దేవేందర్ ఆవిష్కరించడం జరిగిందని,రెండవ సంపుటిని 2024లో లఘు ప్రక్రియలో 500 ల శ్రీపదాలను రచించిన "మనోహరాలు" గోదావరిఖని పట్టణంలో కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు.మూడవ సంపుటి "సృష్టిసాక్ష్యాలు" చిత్రకవితల పుస్తకాన్ని ఆదివారం సహస్రాధిక గేయరచయిత మౌనశ్రీ మల్లిక్ చేతుల మీదుగా మందమర్రిలో ఆవిష్కరించారు.రవీంద్ర భారతి,త్యాగరాయగాన సభలో ప్రముఖుల చేతులమీదుగా లయన్ సొతుకు రత్నజానకి సన్మానించబడ్డారు.ఉగాది,కీర్తి,భాషాశ్రీ,తెలుగు వైభవ,పీచర సునీత పురస్కారాలను సైతం పొందారు.వ్యంజకాలు,నానీలు,రెక్కలు,త్రిపదాలు, పంచరత్నాలు సప్తపది,పలు ప్రక్రియతోపాటు కథలు రచించారు.గిడుగు రామ్మూర్తి మనవరాలు పిఠాపురం జమిందార్,లక్ష్మీ పార్వతి నందినీసిధారెడ్డి మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు చేతుల మీదుగా సన్మానాలు పొందారు. లయన్ సొతుకు రత్నజానకి మొదటి,రెండవ పుస్తకాలు,నాగార్జున,కాకతీయ పరిశోధనలకు ఎంపికయ్యాయి.మొదటి పుస్తకానికి పీచర సునీత పురస్కారం వచ్చింది.ఈ కార్యక్రమంలో సొతుకు రత్నజానకి అట్టి పుస్తకాన్ని లయన్ సొతుకు సుదర్శన్ రావుకి అంకితమిచ్చారు.మౌనశ్రీ మల్లిక్ పుస్తకం గురించి మాట్లాడుతూ మంచి రచనల కోసం ఎంతదూరమైన ప్రయాణిస్తానని,మంచి సాహిత్యం పట్ల తనకున్న అభిమానాన్ని తెలియచేసిందని లయన్ సొతుకు రత్నజానకి మరెన్నో సంపుటీలు తీసుకురావాలని,అందుకోసం వారికి పూర్తి సహకారాన్ని అందిస్తున్న లయన్ సొతుకు సుదర్శన్ రావుని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ చిత్రకవితల పుస్తకావిష్కరణ కార్యక్రమంలో దండనాయకుల వామనరావు,అల్లాడి శ్రీనివాస్,తోకల రాజేశం నీళాదేవి,నోముల చంద్రశేఖర్,లయన్స్ క్లబ్ మెంబర్స్ రత్నం,పోల్ శ్రీను,సుదర్శన్,సతీష్,కొట్ల అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కురుమనగర్ లో బిజెపి నేతల పాదయాత్ర



**ఉప్పల్,ఆగస్ట్17(సూర్య రేఖ):** బీజేపీ సీనియర్ నాయకులు గొరిగే శ్రీనివాస్ వినతి మేరకు ఉప్పల్ డివిజన్ కురుమనగర్ లో ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారేని ఫణిందర్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తూ పలు సమస్యలు తెలుసుకోవడం జరిగింది.కాలనీ వాసులకు వారి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాస్తామని బీజేపీ భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్,కోశాధికారి దువల రమేశ్,ఆడెపు రమేశ్ నవీన్ వెంకట్, జయరాం,ఉదయ్,కాలనీ వాసులు భాస్కర్,దయాకర్ మధు శ్రీను బండారి శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేను జెండా ఎగురవేయను అన్న చిలుకూరు మున్సిపల్ కమిషనర్ ను సస్పెండ్ చేయాలి

-గున్నాల రంగారెడ్డి





**నాంపల్లి,ఆగస్టు17(సూర్యరేఖ)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ చిలుకూరు మున్సిపల్ కార్యాలయంలో కారణమేంటో తెలియదు కానీ దేశ ఐక్యతకు చిహ్నమైన జాతీయ జెండాను ఎగుర వేసేందుకు కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ నిరాకరించారని జాతీయ జెండా ఎగరవేయని కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ విధులనుండి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ..ఆగస్టు 15 న మధ్యాహ్నం 12 గంటలైన మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో జెండా ఎగరవేయకపోవడంతో గ్రామస్థులు కమిషనర్ ను నిలదీశారని,దాంతో కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ కు గ్రామస్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందన్నారు.ఖాజా మొయినుద్దీన్ వ్యవహారాన్ని కార్యాలయ ఉద్యోగులు గ్రామస్తులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని ఉన్నతాధికారులు స్పందించి జాతీయ జెండాను అవమానించి,పతాకాన్ని ఎగరవేయని ఖాజా మొయినుద్దీన్ ను సస్పెండ్ చేయాలని గ్రామస్థులు సహచర ఉద్యోగులు కూడా డిమాండ్ చేశారని గున్నాల రంగారెడ్డి గుర్తు చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయపరమైన,శాఖాపరమైన చర్యలు ఖాజా మొయినుద్దీన్ పై తీసుకోవాలని గున్నాల రంగారెడ్డి కోరారు.

## ఘనంగా జలమండలి డైరెక్టర్ మామిడి అమరేందర్ రెడ్డి కుమారుడు వివాహం..

నూతన దంపతులు ఆదర్శరెడ్డి,సౌమ్యరెడ్డి,లను ఆశీర్వదించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి,మంత్రి పొన్నం,మాజీ మంత్రులు సబితారెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే కాలే వెంకటేష్, ప్రముఖులు





**శంషాబాద్,ఆగస్టు17 (సూర్యరేఖ)** జలమండలి డైరెక్టర్ మంద అమరేందర్ రెడ్డి,మాలతి దంపతుల ద్వితీయ కుమారుడు ఆదర్శరెడ్డి వివాహం సౌమ్యరెడ్డితో ఘనంగా జరిగింది. ఆదివారం శంషాబాద్ లోని విస్టా కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ వివాహ వేడుకల్లో జలమండలి ఎండి అశోక్ రెడ్డి,ఈడీ మయాంక్ మిట్టల్,మంత్రి పొన్నం ప్రభాకర్,మాజీ మంత్రులు పి.సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే కాలే వెంకటేష్, డైరెక్టర్లు వివిఎల్ ప్రవీణ్ కుమార్,టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్,మాజీ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు టీవీ శ్రీధర్,ప్రభు నారాయణ సుజాత, చంద్రజ్యోతి జిఎంలు అధికారులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆఫీస్కు సన్నీ లియోన్.. ఫొటోలో అసభ్యకరంగా..



బాలీవుడ్ నటి సన్నీలియోన్ గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ సొంతమైంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో మోడలింగ్ చేసిన ఆమె.. ఆ తర్వాత సినిమాలకు పరిమితమైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వరుస ఆఫర్స్ దక్కించుకుంటున్న బ్యూటీ.. పాన్ ఇండియా హీరోయిన్ గా మారింది. తన అందచందాలతో మెప్పిస్తుంది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ లో నటించి పాపులర్ అయిన ముద్దుగుమ్మ.. తెలుగులో కూడా సందడి చేసింది. ఇప్పటికే పలు సాంగ్స్ లో కనిపించి ఆకట్టుకుంది. కరెంట్ తీగ, గరుడ వేగ వంటి పలు సినిమాలతో మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు త్రిముఖలో మరో ఐటెం సాంగ్ లో కనపడనుంది సన్నీలియోన్. సాహితీ దాసరి, ఆకృతి అగర్వాల్ తో కలిసి గిప్పా గిప్పా పాటలో కనువిందు చేయనుండడం పక్కా. ముఖ్యానికి ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడ వాలిపోతూ సక్సెస్ అందుకుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా సన్నీ లియోన్ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ.. తన అంద చందాలు ఆరబోస్తూ.. సందడి చేస్తుంటుంది. క్రేజీ ఔట్ ఫిట్స్ వేసుకుంటూ గ్లామర్ తో ఫైమరపించడం సన్నీకి వెన్నతో పెట్టిన విద్య అనుకోవాలి. సన్నీ లియోన్ కు తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టి ఎలా ఆకర్షించాలో బాగా తెలుసని చెప్పాలి. ఆమె కేవలం డ్రెస్, గ్లామర్ తోనే కాకుండా.. తన బబ్లీ నెస్, వినయపూర్వకమైన వ్యక్తిత్వంతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. అయితే తాజాగా వీడియో పోస్ట్ చేసింది. ఈరోజు ఆఫీసులోకి అడుగుపెట్టినప్పుడు చూసిన దాన్ని మీరు నమ్మలేరంటూ రాసుకొచ్చింది. ఆ వీడియోలో ఆమె ఆఫీస్ కు వెళ్తుండగా.. ఎడిటర్ ఓ ఫోటోను ఎడిట్ చేస్తుంటారు. పిక్ ను జూమ్ చేసి చూస్తుంటారు. ఆ సమయంలో వెనక నుంచి వీడియో తీసి పోస్ట్ చేసింది సన్నీ లియోన్. ఎవరూ దాన్ని నమ్మలేరని తెలిపింది. షాక్ అయినట్టు ఎక్స్ప్రెషన్ ఇచ్చింది. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెటిజన్లు, అభిమానులు తెగ రెస్పాండ్ అవుతున్నారు. రకరకాలుగా కామెంట్స్ పెడుతున్నారు.

# రష్మిక సోలో కాదు.. విజయ్ తోనే..



స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్, రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. చేతి నిండా సినిమాలు ఉన్నా.. క్షణం తీరిక లేకుండా షూటింగ్స్ లో పాల్గొంటున్నా.. చిన్న గ్యాప్ వచ్చినా వెకేషన్స్ కు వెళ్తుంటారు. ఎప్పటికప్పుడు ఆమె ఎయిర్ పోర్ట్ కు వచ్చిన/ వెళ్లిన విజువల్స్ వైరల్ అవుతుంటాయి. అదే సమయంలో రష్మిక ఎయిర్ పోర్ట్ లో కనిపించిన కాసేపటికే స్టార్ హీరో విజయ్ దేవరకొండ కనిపిస్తుంటారు. ఇద్దరూ కలిసి వెళ్తారో.. లేక అక్కడ వెళ్లాక కలుస్తారో తెలియదు. కానీ వెంట వెంటనే ఎయిర్ పోర్ట్ లో దర్శనమిస్తుంటారు. అయితే రీసెంట్ గా ఫారిన్ వెళ్లారు రష్మిక. ఆ తర్వాత విజయ్ మాత్రం కనిపించలేదు. – సగం సైకాలాజికల్ గా..మరో సగం మట్టాలు వంపేస్తారు! ఎందుకోనని అంతా ఆలోచిస్తే.. ఆయన రీసెంట్ గా ఓ కేసు విచారణ నేపథ్యంలో ఈడీ అధికారుల ముందు హాజరయ్యారు. దీంతో రష్మిక సింగిల్ గానే వెళ్లారు. అయితే వెళ్లడం ఒక్కరే గానీ.. ఇప్పుడు విజయ్ ను కలిసినట్లు తెలుస్తోంది. ఎందుకంటే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తాజాగా అమెరికాలో దర్శనమిచ్చారు. అమెరికాలోని న్యూయార్క్ లో జరగనున్న ఇండియా డే పరేడ్ లో పాల్గొనున్నారు. కో- గ్రాండ్ మార్షల్స్ గా వ్యవహరించనున్నారు. ఆ విషయాన్ని ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్- ఎఫ్ఐఏ నిర్వాహించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు విజయ్.. రష్మికను కలవడానికి చాలా చిన్న గ్యాప్ మాత్రమే ఇచ్చారని చెప్పాలి. – ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగ్ పని చేశారా? అదే సమయంలో విజయ్, రష్మిక డేటింగ్ లో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. దానిపై వారు అఫీషియల్ గా అనౌన్స్ చేయనప్పటికీ.. అంతా ఫిక్స్ అయిపోయారు. ఎందుకంటే విజయ్, రష్మిక పరోక్షంగా వెల్లడిస్తూనే ఉన్నారు. కామిన్గరం రిలేషన్ లో ఉన్నామని ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. రీసెంట్ గా కింగ్ డమ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు విజయ్. స్పై జోనర్ లో అన్నదమ్ముల కథతో రూపొందించిన ఆ సినిమాతో మెప్పించారు. అదే సమయంలో రష్మిక ఇటీవల కుబేర మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నారు. ఇప్పుడు అనేక సినిమాల్లో నటిస్తున్నారు. వరుసగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# 'నాకు అస్సలు వద్దు!'..



ట్యాగ్ పూర్తిగా తీసేసిన స్టార్ హీరోయిన్ అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే సౌత్ లో ఇప్పటికే స్టార్ హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే. తనకంటూ ప్రత్యేక గుర్తింపు, ఫ్యాన్స్ సొంతం చేసుకున్న ఆమె.. ఎప్పుడూ బిజీ బిజీగా ఉంటారు. అయితే రజినీకాంత్ ను కోలీవుడ్ సూపర్ స్టార్ అని అంతా పిలుస్తుండగా.. నయన్ ను లేడీ సూపర్ స్టార్ అని పిలుచుకునేవారు. కానీ కొన్ని నెలల క్రితం నయనతార గ్రాస్ నోట్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తనకు ఆ ట్యాగ్ వద్దు అనుకుంటున్నట్లుగా నోట్ లో చెప్పుకొచ్చారు. తనను నయనతార మాత్రమే అనాలని చెప్పారు. – సగం సైకాలాజికల్ గా..మరో సగం మట్టాలు వంపేస్తారు! అభిమానులు, మీడియా ప్రతినిధులు, సినీ ప్రియులు అంతా నయనతార అనే పిలవాలని కోరారు. దీంతో అప్పట్లో ఆమె నిర్ణయంతో వైరల్ గా మారారు. సోషల్ మీడియాలో అన్ని వర్గాల ఆడియన్స్ ప్రశంసలు అందుకున్నారు. అయితే ఇప్పుడు ఆ విషయం మళ్ళీ నెట్టింట వైరల్ గా మారింది. పేరు ముందు ట్యాగ్ పూర్తిగా తీసుకున్నారు నయన్. నయన్ అప్ కమింగ్ మూవీస్ లో డియర్ స్టూడెంట్స్ కూడా ఒకటి. మలయాళ కథానాయకుడు నివిన్ పాలీ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. లవ్ యాక్షన్ డ్రామా చిత్రం తర్వాత నయన, నివిన్ ఇప్పుడు మరోసారి జతకడుతున్నారు. అప్పుడు మంచి హిట్ అందుకోగా.. ఇప్పుడు కామెడీ డ్రామా డియర్ స్టూడెంట్స్ పై కూడా సూపర్ బజ్ నెలకొంది. – ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగ్ పని చేశారా? రీసెంట్ గా మేకర్స్ ఆ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. అందులో టైటిల్ కార్డ్స్ లో నయన్ తార పేరుపై అందరూ ఫోకస్ చేశారు. చూడీదార్ డ్రెస్ లో ఉన్న హీరోయిన్ ను పరిచయం చేస్తూ.. నయనతార అనే వేశారు మేకర్స్. దీంతో ఇప్పటికే గ్రాస్ నోట్ ను రిలీజ్ చేసిన నయనతార అందుకు తగ్గట్టే ఫాలో అయ్యారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. డిసెషన్ తీసుకోవడమే కాదని.. ఫాలో అవ్వడం చాలా ముఖ్యమని కొందరు చెబుతున్నారు. అందుకు ఎగ్జాంపుల్ గా నయనతార ట్యాగ్ తీసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దీనిబట్టి చూస్తే నయన్ అప్ కమింగ్ అన్ని చిత్రాల్లో ఆమె పేరు ముందు ఇకపై ఎలాంటి ట్యాగ్ ఉండదని డియర్ స్టూడెంట్స్ మూవీ టీజర్ తో అందరికీ క్లారిటీ వచ్చేసినట్లే.

# తలుపులు తెరవబడ్డాయ్'

# బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా?




అదే సమయంలో ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన లుక్స్, గ్లింప్స్ వేరే లెవల్ లో ఉంది.. ఆడియన్స్ ను విపరీతంగా ఆకర్షించాయి. టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్.. ఇప్పుడు కిష్కింధపురి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ మరోసారి శ్రీనివాస్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన రాక్షసుడు మూవీ రాగా, ఇప్పుడు మరోసారి కిష్కింధపురితో సందడి చేయనున్నారు. మిస్టీరియస్ హారర్ థ్రిల్లర్ గా రూపొందుతున్న కిష్కింధపురిని చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. మేకర్స్ సెప్టెంబర్ 12న తేదీన రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన లుక్స్, గ్లింప్స్ వేరే లెవల్ లో ఉంది.. ఆడియన్స్ ను విపరీతంగా ఆకర్షించాయి. ఇప్పుడు తాజాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం టీజర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. హారర్ మ్యూజిక్ తో టీజర్ స్టార్ట్ అయింది. ఓ రూమ్ లో చిన్నపాప ఉండగా.. తలుపులు సౌండ్ చేస్తుంటాయి. ఆ తర్వాత చిన్నారి మిస్ అవుతుంది. అప్పుడే నమస్కారం.. ఈరోజు శుక్రవారం.. 9-8 -1989 ఆకాశవాణి తలుపులు తెరవబడ్డాయ్.. పునః ప్రసారాలు నేటితో మొదలవుతాయి అంటూ బ్యాక్ గ్రౌండ్ లో డైలాగ్ వస్తుంది. ఆ తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ సీరియస్ లుక్ లో కనిపిస్తారు. రహస్యాన్ని ఛేదించే వ్యక్తి రోల్ పోషిస్తున్నట్లు ఉన్నారు. అయితే టీజర్ లో పాత భవనం, భయానక స్థితిగతులు, మనిషి సజీవదహనమవ్వడం, బస్సు కాలిపోవడం వంటి ఘటనలు చూపించారు మేకర్స్. తద్వారా సినిమా కోసం ఓ సరికొత్త ప్రపంచాన్ని డైరెక్టర్ సృష్టించినట్లు అర్థమవుతోంది చైతన్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విజువల్స్ కథాంశానికి కరెక్ట్ గా సరిపోయినట్లు అనిపిస్తోంది. సాహు గారపాటి నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. గ్రిప్పింగ్ హారర్ మిస్టరీగా రూపొందుతున్న సినిమా టీజర్ ఓవరాల్ గా గూస్ బంప్స్ తెప్పిస్తోందని చెప్పాలి. సినిమాపై అంచనాలు కూడా పెంచుతోంది. మరి మూవీ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# చీర కట్టులో వింక్ బ్యూటీ అందం చూశారా?



మలయాళ సినిమా 'ఒరు అదార్ లవ్'తో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్.మలయాళ సినిమా 'ఒరు అదార్ లవ్'తో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు మోస్ట్ పాపులర్ కావడానికి ప్రధాన కారణం ఒరు అదార్ లవ్ లోని పాటలో ముద్దుగన్ పేల్చడం, కన్ను గీటడం అనే విషయం తెల్సిందే. ఓవర్ నైట్‌లో సోషల్ మీడియా సెన్సేషన్ అయిన ఈ వింక్ బ్యూటీ సినిమాల్లో వరుసగా నటించింది. మొదటి సినిమా ఒరు అదార్ లవ్ ఫ్లాప్ కాగా, ఆ తర్వాత సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. ఒకటి రెండు సినిమాలు కాస్త పర్వాలేదు అన్నట్లుగా నిలిచినా ఓవరాల్‌గా హీరోయిన్‌గా ప్రియా ప్రకాష్ వారియర్‌కి కచ్చితంగా తీవ్రంగా నిరాశను మిగిల్చాయి అనడంలో సందేహం లేదు. ఆమె నటిగా మరిన్ని సినిమాలు చేస్తుందా లేదా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. లైఫ్ బాగానే ఉంది.. మరి ఆ సినిమా పరిస్థితేంటి? స్కిన్ షో ఫోటోలతో వైరల్ ఓవర్ నైట్ స్టార్‌డం దక్కడంతో సోషల్ మీడియాలో మిలియన్‌ల కొద్ది ఫాలోవర్స్‌ను దక్కించుకున్నారు. దాదాపుగా 77 లక్షల మందిని ఫాలోవర్స్‌గా కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎక్కువగా స్కిన్ షో ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచే ఈ అమ్మడు అప్పుడప్పుడు చీర కట్టు ఫోటోల వల్ల వార్తల్లో నిలుస్తూ ఉంటుంది అనే విషయం తెల్సిందే. తాజాగా ఈమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా చీర కట్టు ఫోటోల్లో ఈ అమ్మడి అందంకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న ప్రియా ప్రకాష్ వారియర్‌కి అదృష్టం కలిసి రావడం లేదని, అందుకే ఆఫర్లు పెద్దగా రావడం లేదని కొందరు అంటున్నారు. – 'తలుపులు తెరవబడ్డాయ్'.. బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా? ప్రియా ప్రకాష్ వారియర్ చీర కట్టు ఫోటోలు చేసిన చిన్నా చితకా సినిమాలు పెద్దగా కలిసి రావడం లేదు. అందుకే ప్రియా ప్రకాష్ వారియర్ ప్రస్తుతం పెద్దగా సినిమాలు చేయడం లేదు. అటువంటి అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఇలాంటి అందమైన చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈసారి చీర కట్టులో కాస్త ఓల్డ్ గెటప్‌లో, ఏజ్ ఎక్కువ ఉన్న సాదారణ గృహిణి మాదిరిగా ప్రియా ప్రకాష్ ఫోటోలు ఉన్నాయి. అందమైన ప్రియా ప్రకాష్ వారియర్ ఇలా కూడా చాలా అందంగా ఉందని కొందరు అంటున్నారు. సహజ అందం చూడముచ్చటగా ప్రియా ప్రకాష్ వారియర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## హాజీవనం, డేటింగ్ యాప్స్ పై కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు



బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. పెళ్లయిన పురుషులతో సంబంధాల విషయంలో సమాజం ఎప్పుడూ మహిళలనే దోషిగా చూస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... తన వ్యక్తిగత జీవితంపై వచ్చే విమర్శలతో పాటు, నేటితరం డేటింగ్ పోకడలపై కూడా ఘాటుగా స్పందించారు.కెరీర్‌లో రాణించాలనే తపన ఉన్న యువతులను పెళ్లయి, పిల్లలున్న పురుషులు తమవైపు ఆకర్షించుకోవాలని ప్రయత్నించినప్పుడు.. సమాజం మొత్తం ఆ అమ్మాయినే వేలెత్తి చూపుతుందని కంగనా అన్నారు. ఇలాంటి సందర్భాల్లో పురుషుడి తప్పును ఎవరూ చూడరని, కేవలం మహిళనే నిందిస్తారని ఆమె అభిప్రాయపడ్డారు. "ఎదిగే వయసులో ఉన్న అమ్మాయిలతో పెళ్లయిన వ్యక్తి సంబంధం పెట్టుకోవాలని చూస్తే, అది అతని తప్పు కాదా? కానీ నింద మాత్రం అమ్మాయి మీదే వేస్తారు" అని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా, ఆధునిక డేటింగ్ యాప్‌ల వాడకంపై కూడా ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాటిని "సమాజంలోని మురికి కాలువలు"గా అభివర్ణించారు. ఆత్మవిశ్వాసం కొరవడిన వారు, ఇతరుల గుర్తింపు కోసం ఆరాటపడే వారే ఇలాంటి యాప్‌లను ఆశ్రయిస్తారని ఆమె విమర్శించారు. యువత తమ జీవిత భాగస్వాములను చదువుకునే రోజుల్లో గానీ, పెద్దలు కుదిర్చిన వివాహాల ద్వారా గానీ ఎంచుకోవడం ఉత్తమమని ఆమె సూచించారు.లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లు మహిళలకు ఏమాత్రం సురక్షితం కావని కంగనా స్పష్టం చేశారు. ఇలాంటి సహజీవనంలో అమ్మాయి గర్భం దాల్చితే కుటుంబం నుంచి ఎలాంటి మద్దతు లభించదని, దీనివల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. మొత్తంగా ఆధునిక సంబంధాల కన్నా సంప్రదాయ పద్ధతులే శ్రేయస్కరమనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,